మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 26 | సోమవారం 26 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3



## ఎంపీలు టీడీపీ శ్రేణులతో మమేకమవ్వాలి..



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి, నారా లోకేశ్ టీడీపీ ఎంపీలతో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. దాదాపు గంట పాటు ఎంపీలతో లోకేశ్ విడిగా భేటీ అయ్యారు. మంత్రులతో పాటు ఎంపీలు పార్టీ కేంద్ర కార్యాలయానికి తప్పని సరిగా రావాలని హుకుం జారీ చేశారు.



## రాజ్యాంగమే మనకు మార్గదర్శి...
## రిపబ్లిక్ డే ముంగిట రాష్ట్రపతి ప్రసంగం

- గణతంత్ర దినోత్సవ పూర్వ సంధ్యలో జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- న్యాయం, సోదరభావమే గణతంత్రానికి పునాదులని స్పష్టం చేసిన ద్రౌపది ముర్ము
- దేశాభివృద్ధిలో మహిళలు, రైతులు, శాస్త్రవేత్తల పాత్రను కొనియాడిన రాష్ట్రపతి
- అంబేద్కర్ సందేశాన్ని, సాయుధ దళాల శౌర్యాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు
- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలే ప్రభుత్వానికి మార్గదర్శకమని ఉద్ఘాటన

2లో

గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశం సిద్ధమవుతున్న వేళ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. న్యాయం, సోదరభావం అనే రెండు కీలకమైన అంశాలను మన రాజ్యాంగం నిర్వచించిందని, అవే గణతంత్రానికి పునాదులని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దార్శనికత, రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు.




# ఈ బడ్జెట్ సెషన్‌లోనే అమరావతికి రాజముద్ర

## ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



- జనవరి 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు సమావేశం
- అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై దృష్టి సారించాలని సూచన
- పోలవరం, నల్లమల సాగర్, పూర్వోదయ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీలకు స్పష్టం
- వివాదాలకు తావివ్వకుండా రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు అనుమతులు సాధించాలని ఆదేశం

2లో

రాష్ట్రాభివృద్ధిలో పార్లమెంట్ సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, కేంద్రం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులు, ప్రాజెక్టులు సాధించడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై గట్టిగా గళం విప్పాలని, తమ నియోజకవర్గాల అభివృద్ధి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ (టీడీపీపీ) సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులపై ఎంపీలకు చంద్రబాబు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో పాటు మంత్రి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**అమరావతికి రాజముద్ర.. ప్రాజెక్టులకు ప్రాధాన్యం** ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు ఆమోదముద్ర వేయించడంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి కేంద్రంలోని మంత్రులు, అధికారులతో నిరంతరం టచ్‌లో ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధికి వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పూర్వోదయ పథకం, పోలవరం, నల్లమల సాగర్ ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలని అన్నారు.

## పద్మ పురస్కార విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు



2లో

- పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం
- 13 మంది తెలుగు ప్రముఖులకు పురస్కారాలు
- రావడంపై చంద్రబాబు హర్షం
- ప్రముఖ వైద్యుడు నోరి దత్తాత్రేయుడికి పద్మభూషణ్
- మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్ సహా పలువురికి పద్మశ్రీ
- ఈ పురస్కారాలు అందరికీ స్ఫూర్తి కావాలని ఆకాంక్ష

2026 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు శుభాకాంక్షలు చెబుతూ, ముఖ్యంగా 13 మంది తెలుగు వారికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలు దక్కడం పట్ల ఆయన ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడుకు పద్మభూషణ్ పురస్కారం




- అక్రమ భూ లావాదేవీలను తేల్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు
- సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో ప్రయోగాత్మకంగా నిర్వహణ
- ఫోరెన్సిక్ ఆడిట్ ప్రాథమిక నివేదికలో అవినీతి, అక్రమాలు వెలుగులోకి..
- అన్ని జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహించాలని నిర్ణయం

2లో

ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలను తేల్చేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధంచేస్తోంది. ఈ పోర్టల్ ద్వారా చేపట్టిన భూలావాదేవీలపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న జిల్లాల్లో జరిగిన ధరణి పోర్టల్ లావాదేవీలపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి కేంద్రీకరించింది. ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించే సంస్థలతో గుర్తించేందుకు చర్యలు చేపట్టింది.రాష్ట్రంలోని సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో ప్రయోగాత్మకంగా నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్ ప్రాథమిక నివేదికలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు తేలినట్లు సమాచారం. అయితే ఈ నివేదికను పరిశీలించిన తర్వాత 31 జిల్లాల్లో ఆడిట్ నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

## మోదీని ఆకట్టుకున్న యూఏఈ 'ఇయర్ ఆఫ్ ద ఫ్యామిలీ' కాన్సెప్ట్



- యూఏఈ 'ఫ్యామిలీ ఇయర్' కార్యక్రమాన్ని ప్రశంసించిన ప్రధాని మోదీ
- ఇది భారత కుటుంబ వ్యవస్థతో సమానమని వ్యాఖ్య
- మన్ కీ బాత్‌లో గుజరాత్‌లోని చందంకి గ్రామ ప్రస్తావన
- గ్రామంలోని సామూహిక వంటగది వల్లే ఇళ్లలో వంట చేయరని వెల్లడి

2లో

## సతీసమేతంగా రిపబ్లిక్ డే వేడుకలకు హాజరుకానున్న పవన్ కల్యాణ్



- అమరావతిలో జరిగే గణతంత్ర వేడుకలకు పవన్ కల్యాణ్ హాజరు
- అర్ధాంగి అన్నా కొణిదెలతో కలిసి పాల్గొననున్న డిప్యూటీ సీఎం
- మహారాష్ట్ర పర్యటన ముగించుకుని గన్నవరం చేరుకున్న పవన్
- నాందేడ్‌లో గురు తేజ్ బహదూర్ షాహిది సమాగంలో పాల్గొన్న దంపతులు

2లో

## శ్రీశైలంలో భక్తుల రద్దీ

వరుస సెలవుల నేపథ్యంలో వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తుల రాకతో శ్రీశైల పుర వీధులు

2లో



## గుంపు మేస్త్రికి అనుకూలంగా
# గుంటనక్క!



- బీఆర్ఎస్ హయాంలో ఎక్సకు టెండర్లు వేయలేదా?
- గుంటనక్క వాటాలు తేలకనే అలా మాట్లాడుతున్నారు
- పెద్దచేపకు లాభం కోసమే గుంటనక్క కుట్రలు
- 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చానెల్‌ను బీఆర్ఎస్ నిషేధించడం కాదు..ఆ పార్టీనే ప్రజలు బ్యాన్ చేస్తారు
- మహేశ్‌గౌడ్ జాగృతిలోకి వస్తే జాతీయ కన్వీనర్‌ను చేస్తా!
- మీడియాతో కల్వకుంట్ల కవిత

2లో

# ఈ బడ్జెట్ సెషన్‌లోనే అమరావతికి రాజముద్ర

ఫిబ్రవరిలో జరగనున్న కలెక్టర్ల సదస్సులో ఎంపీలందరూ వర్చువల్‌గా పాల్గొని రాష్ట్రంలోని క్షేత్రస్థాయి అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం కోసం నియమించిన ఎంపీలు, ఆయా శాఖలకు సంబంధించిన పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని చంద్రబాబు తెలిపారు.

**వివాదాలు వద్దు.. నీళ్లే ముఖ్యం** నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో పొరుగు రాష్ట్రాలతో వివాదాలు వద్దని, మనకు కావాల్సింది నీళ్లు మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన తాజా అంచనాలను కేంద్రానికి సమర్పించామని, ప్రాజెక్టు నిర్మాణం, పునరావాస కార్యక్రమాల కోసం కేంద్రం నుంచి ఇంకా రూ.12,000 కోట్లు రావాల్సి ఉందని సమావేశంలో ప్రస్తావించారు. 2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు అంశం పార్లమెంటులో ప్రస్తావనకు వస్తే, రాష్ట్ర వాదనలను బలంగా వినిపించాలన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మంజీరాకు నీటిని తరలించినప్పుడు ఏపీ అభ్యంతరం చెప్పలేదని, అలాంటిది నల్లమల సాగర్‌కు తెలంగాణ అభ్యంతరం చెప్పడం సరికాదనే విషయాన్ని కేంద్రానికి స్పష్టంగా వివరించాలని ఎంపీలకు సూచించారు.

**నిధుల సమీకరణే లక్ష్యం** పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వే ట్రాక్ సాధించేలా కృషి చేయాలని చంద్రబాబు కోరారు. రైల్వే శాఖ వద్ద భారీగా నిధులు అందుబాటులో ఉన్నాయని, ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతి ఎంపీ తమ నియోజకవర్గంలో అవకాశాలను గుర్తించి, నిధులు సాధించాలని చెప్పారు.

పీపీపీ పద్ధతిలో ఆసుపత్రుల నిర్మాణానికి కేంద్రం సిద్ధంగా ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభలో కానీ, బయట కానీ కూటమి లక్ష్యాలకు భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించవద్దని గట్టిగా హెచ్చరించారు.

**జాతీయ అంశాలపైనా గళం విప్పండి** రాష్ట్ర అంశాలతో పాటు జాతీయ స్థాయిలో ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఎంపీలు అవగాహన పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టడంలో చొరవ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఎంపీలు తమ పరిధిలోని ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు భారతదేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని, ఇది రాష్ట్రానికి ఉన్న సానుకూల దృక్పథాన్ని తెలియజేస్తోందని ఎంపీలకు వివరించారు.

# గుంపు మేస్త్రికి అనుకూలంగా గుంటనక్క!

బీఆర్‌ఎస్‌లోనే ఉంటూ కేసీఆర్‌కు ద్రోహం చేయాలని గుంటనక్క చూస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. అందులో భాగంగానే పార్టీలో కొనసాగుతూ గుంపు మేస్త్రికి అనుకూలంగా ఉంటోందన్నారు. ఆ గుంటనక్కను అనుసరిస్తూ కేటీఆర్ గుడ్డిగా గుంతలో పడ్డారని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో జరిగిన టెండర్లు, కాంట్రాక్టులపై విచారణ జరపాలని బీఆర్‌ఎస్ నేతలు ఏ ఉద్దేశంతో డిమాండ్ చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సింగరేణిలో కాంగ్రెస్ వాటాలు తేలలేదని గుంటనక్క అంటున్నారని.. అసలు గుంటనక్క వాటాలు తేలకపోవడంతోనే అలా మాట్లాడుతున్నారని చెప్పారు. పైగా, ఆయన 2014 నుంచీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నారంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వంపైనే విచారణ అడుగుతున్నట్లు కాదా? అని ప్రశ్నించారు. పాపం కేటీఆర్ కూడా అదే ట్రాప్‌లో పడి, అదేవిధంగా విచారణ జరపాలని సర్కారును డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సింగరేణి విషయంలో బీఆర్‌ఎస్ తప్పులే చేయనట్లు మా ట్లాడడం విచిత్రమని, బీఆర్‌ఎస్ హయాంలో అసలు టెండర్లు ఎక్సెసకు పోలేదని అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో దాదాపు 25 టెండర్లు పూర్తయితే.. అందులో కొన్నింటిని 16, 7, 8 శాతానికి పైగా ఎక్కువకు ఇచ్చారని ఆరోపించారు. గుంటనక్క ప్రెస్‌మీట్‌ను చూసిన కేటీఆర్ కూడా అవే విషయాలు మాట్లాడుతున్నారని, ఇటీవల ఆయన మాటలు చూస్తుంటే దారుణమనిపిస్తోంద న్నారు. సృజన్‌రెడ్డికి బీఆర్‌ఎస్ హయాంలోనే సింగరేణి పరిధిలో రెండు కాంట్రాక్ట్‌లు ఇచ్చారని, అప్పు డు ఆయన రేవంత్‌రెడ్డి బావమరిది అని గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. బడా కాంట్రాక్టులు చేసే ఓ తిమింగలాన్ని రక్షించేందుకే గుంటనక్క చిన్నచేప చుట్టూ టెండర్ల వ్యవహారాన్ని తిప్పుతోందని ఆరోపించారు. సృజన్‌రెడ్డి చిన్నచేప అని, ఆ బడా సంస్థకు రూ.25వేల కోట్ల కాంట్రాక్ట్ ఇప్పించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలోనే సింగరేణికి రూ.25 వేల కోట్ల అప్పు పెట్టారని, కాంగ్రెస్ వచ్చాక అది రూ.50 వేల కోట్లయిందని, దీంతో సంస్థ జీతాల కోసం కూడా అప్పు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన టెండర్లలో హరీశ్‌రావు అండగా ఉండే ఓ సంస్థకూ కాంట్రాక్టు ఇచ్చారని ఆమె ఆరోపించారు.

**దళితులను అవమానించేలా హరీశ్ వ్యాఖ్యలు** సింగరేణి టెండర్ల విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు లేఖ రాయనని, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే రాస్తానని హరీశ్‌రావు వ్యాఖ్యానించడం మొత్తం దళిత వర్గాలను అవమానించడమేన ని కవిత అన్నారు. గుంటనక్క కేంద్ర మంత్రికి లేఖ రాస్తాననడం వెనక కుట్ర దాగుందని, ఆ గుంటనక్క అడగ్గానే కిషన్‌రెడ్డి ఏదో పేరుతో కమిటీ వేశారని చెప్పారు. సింగరేణిలోని ఏజీఎం ర్యాంక్ అధికారితో కమిటీ వేస్తే ఆయన ఎండీని ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. జాగృతి పక్షాన భట్టి విక్రమార్కకు పలు ప్రతిపాదనలతో లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నైనీ బ్లాక్‌ను సందర్శించేందుకు ప్రత్యేక ప్రతినిధుల బృందం వెళ్లనున్నట్లు ఆమె చెప్పారు.

**కేటీఆర్‌పై ఒక నీతి.. మహిళపై ఒక నీతా..?** గతంలో కేటీఆర్ మీద కథనం వస్తే ఆయన అనుచరులు చానెల్‌పై దాడి చే శారని.. అదే ఓ దళిత మ హిళపై కథనాలు ప్రసారం చేస్తే జర్నలిస్టులకు అండగా నిలిచారని కవిత ఆరోపించారు. బీఆర్‌ఎస్ దృష్టిలో కేటీఆర్‌కు ఒక నీతి, మహిళకు ఒక నీతా? అని ప్రశ్నించారు. ఏమాత్రం అవగాహన లేని యూట్యూబ్ చానెళ్ల మాదిరిగా శాటిలైట్ చానెళ్లలోనూ కథనాలు వేస్తున్నారని, దళి త ఆడబిడ్డల మీద అలాంటి కథనాలు వేయడంపై తాను ఎంతో బాధపడ్డానని చెప్పారు. గతంలో నిబంధనలను అతిక్రమించిన యూట్యూబ్ చానెల్ వాళ్ల ను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అరెస్ట్ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి శాటిలైట్ చానెల్ ప్రతినిధులను కూడా అరెస్ట్ చేసిందని తెలిపారు. ఇదిలా ఉండగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానెల్‌పై బీఆర్‌ఎస్ నిషేధం విధించడంపై కవిత స్పం దిస్తూ.. వారు ఆ చానెల్‌ను బ్యాన్ చేయడమేంటో కానీ, త్వరలోనే తెలంగాణ ప్రజలు బీఆర్‌ఎసను బ్యాన్ చేస్తారన్నారు. కాగా, రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ జోక్ అయిందని, మునిసిపల్ ఎన్నికల కోసమే ప్రభుత్వం ఈ డ్రామా చేస్తోందని ఆరోపించారు.

**ఓడిపోయే కాంగ్రెసలోకి వెళ్తానా..?** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, తెలంగాణలో గెలిచే పార్టీ జాగృతి అని, అలాంటప్పుడు ఓడిపోయే పార్టీలోకి వెళ్లాల్సిన అవసరం తనకు లేదని కవిత అన్నారు. తాను కాంగ్రెసలోకి వస్తానని అడిగితే వద్దని చెప్పానంటూ టీపీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. 'మహేశ్ అన్నా.. మీరు నిద్రలో కలగన్నట్లున్నారు. వాస్తవంలోకి రండి. ఎవరికైనా చూపించుకొని, ఏదైనా బొట్టు పెట్టించుకోండి' అని కవిత ఎద్దేవా చేశారు. 'జాగృతిని పటిష్ఠమైన పార్టీగా మార్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాం. నా పనిలో నేను నిమగ్నమై ఉంటే నన్ను బద్నాం చేయాలనే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు' అని చెప్పారు. టీపీసీసీ ఔధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌నే జాగృతిలోకి రమ్మని ఆహ్వానిస్తున్నామని కవిత అన్నారు. ఒకవేళ వస్తే సీనియర్‌గా ఆయనకు జాగృతి జాతీయ కన్వీనర్ పదవిని ఇస్తామని చెప్పారు.

# 'ధరణి'పై ఫోరెన్సిక్ ఆడిట్

భువనగిరి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో జిల్లాలోని మొత్తం 17 మండలాల్లో జరిగిన లావాదేవీలపై ఆడిట్ చేయనున్నారు. ఇటీవల జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో వ్యవసా య భూముల రిజిస్ట్రేషన్లు, స్టాంపు డ్యూటీ ఎగవేత కుంభకోణం కూడా ధరణి పోర్టల్‌లోని సాంకేతిక లోపాలవల్లే జరిగాయని, ఈ జిల్లాల్లో వెలుగులోకి వచ్చిన రిజిస్ట్రేషన్ కుంభకోణంపై ఏర్పాటుచేసిన ఉన్నతస్థాయి కమిటీ ప్రకటించింది.

**జిల్లాలో రూ.3.72కోట్లు కాజేశారు** జిల్లాలోని చౌటుప్పల్‌లో 237, యాదగిరిగుట్టలో 212, రాజాపేటలో 323, మోటకొండూరులో 59, తుర్కపల్లిలో 55, వలిగొండలో 41, బొమ్మలరామారంలో 26, నారాయణపురంలో 29, భూదాన్‌పోచంపల్లిలో 9, గుండాలలో 8, భువనగిరిలో 11, రామన్నపేటలో 6, బీబీనగర్‌లో 5, ఆలేరులో 3, ఆత్మకూరు(ఎం) లో 1లు మొత్తంగా జిల్లాలో 1025 స్లాట్లకు రూ.3.84కోట్లు చెల్లించాల్సి ఉండగా, రూ.11.54 లక్షలు మాత్రమే చెల్లించారు. దీంతో జిల్లా పరిధిలో రూ.3.72కోట్లు కాజేశారు. ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలపై తగిన విచారణ చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఈ పోర్టల్‌లో జరిగిన లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా అక్రమాలను తేల్చేందుకు సన్నద్ధమవుతోంది. ఈ పోర్టల్ ద్వారా అప్పటి అధికారులు అర్ధరాత్రివేళ పలు ఫైళ్లను అప్రూవల్ చేసినట్టుగా, ఆన్‌లైన్‌లో ఇత ర దేశాల నుంచి పోర్టల్ ద్వారా అక్రమాలు జరిగినట్లుగా ప్రభుత్వం భావిస్తోంది. ప్రధానంగా నిషేధిత భూములు ధరణిలో జరిగిన లావాదేవీలపై ఆరా తీయనున్నారు. ధరణి పోర్టల్‌లో నిషేధిత భూములు, దేవాదాయ, వక్ఫ్, కోర్టుల పరిధిలో కేసులు నడుస్తోన్న భూములను కూడా మ్యుటేషన్ చేసినట్లుగా ప్రభుత్వం గుర్తించింది. విచారణకు రెవెన్యూ శాఖ సన్నాహాలు చేస్తోంది.

**సవాల్‌గా మారిన అక్రమ లావాదేవీలు** ధరణి పోర్టల్ 2020నవంబరు 2వ తేదీ నుంచి పనిచేస్తున్న నేపథ్యంలో లక్షల ఈ-ఫైళ్లు అందులో నమోదయ్యాయి. వాటిలో అక్రమ లావాదేవీలను కనుగొనడానికి ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. పోర్టల్ వేదికగా రాష్ట్రవ్యాప్తంగా రోజూ కొన్ని వేల ఈ-ఫైళ్లు అప్‌లోడ్, డౌన్‌లోడ్ అయ్యాయి. తహసీల్దార్/జాయింట్ సబ్‌రిజిస్ట్రార్, కలెక్టర్, జిల్లా ధరణి సమన్వయకర్తల ఆధ్వర్యంలో ఈ-ఫైలింగ్ ద్వారా లావాదేవీలు పూర్తవుతుంటాయి. ఈ సమాచారమంతా సెంట్రల్ సర్వర్‌లో నిక్షిప్తమవుతుంది. ఫోరెన్సిక్ ఆడిట్ ఏజెన్సీలు జిల్లా కేంద్రం స్థాయిలోనా? మండల కేంద్రం స్థాయిలోనా ఆడిట్ నిర్వహించాలా? అన్న అంశంపై అధికారులు సమాలోచనలు చేస్తున్నారు. కలెక్టర్‌కు ప్రత్యేకంగా అనుమతులు ఇచ్చిన పెండింగ్ మ్యుటేషన్ల జారీ ప్రక్రియలోనూ ప్రభుత్వ భూములకు హక్కులు కల్పించారన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో దీనిపైనా దృష్టి పెట్టారు.

**'ధరణి'లో జరిగిన లావాదేవీలపై ఆరా** ధరణి పోర్టల్‌లో 2020 నవంబరు 2వ తేదీ నుంచి వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. గతంలో అన్ని రిజిస్ట్రేషన్లు కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగేవి. అయితే ధరణి పోర్టల్ అమలుతో తహసీల్దార్లను జాయింట్ రిజిస్ట్రార్లుగా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పోర్టల్ ద్వారా సాధారణ ప్రక్రియకు భిన్నంగా జరిగిన లావాదేదీలను ముందుగా గుర్తించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిషేధిత భూములు ధరణిలో జరిగిన లావాదేవీలపై ఆరా తీయనున్నారు. అనుమానిత అక్రమ భూలావాదేవీల భూముల రికార్డులు, ప్రదేశం, సమయం ఏదైనా టాంపరింగ్ జరిగిందా? అన్న కోణంలో దర్యాప్తు చేయనున్నారు. అనంతరం భూలావాదేవీలు ఏ కంప్యూటర్ చిరునామాతో(ఐపీ) ప్రక్రియ పూర్తయిందనేది బయటపడుతుందని నిపుణులు పరిశీలిస్తున్నారు.

**ఉన్నతాధికారుల కమిటీ విచారణ షురూ..** ధరణి, భూ భారతి పోర్టల్‌లో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కేసుపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో కమిటీని వేసింది. ఈ కేసుకు సంబంధించి సాంకేతిక, నేర పూరిత అక్రమాలకు సంబంధించిన ఆధారాలను రాబట్టడంలో కమిటీ నిమగ్నమైంది. ప్రభుత్వ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ల కుంభకోణంపై విచారణతోపాటు ధరణి పోర్టల్‌లో లావాదేవీలపై సోషల్ ఆడిట్ ఏకకాలంలో జరుగనున్నాయి. జిల్లాలో మొత్తం 1,367 వరకు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో స్టాంపు డ్యూటీ చార్జీలు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. క్షేత్రస్థాయిలో పోలీసుల విచారణ ఓ వైపు, సాంకేతిక ఆధారాలకోసం రాష్ట్రవ్యాప్తంగా ధరణి, భూభారతి లావాదేవీల ఆడిటింగ్ నిర్వహించనున్నారు. ప్రభుత్వం తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్(టీజీటీఎస్) సమన్వయంతో ఆడిటింగ్ ఏజెన్సీల ఆధ్వర్యంలో పూర్తి విచారణ చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. ధరణి పోర్టల్లో ఆన్‌లైన్ వేదికగా జరిగిన ఈ వ్యవహారంలో గుట్టురట్టు చేయాలంటే సాంకేతిక పరిజ్ఞానంలో పట్టున్న నిపుణులు అవసరమని ఇదివరకే గుర్తించింది.

**ఇతర రాష్ట్రాల నిపుణులతో** తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో గల ఫోరెన్సిక్ నిపుణుల సంస్థలను ప్రభుత్వం పరిశీలించింది. ఆడిటింగ్ నిర్వహించే సామర్థ్యం ఉన్న సంస్థలతో రెవెన్యూ శాఖ సంప్రదింపులు జరిపింది. ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాల్లో త్వరలోనే ఆడిట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ధరణి పోర్టల్‌ను 2020లో అప్పటి ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి 2025 మధ్యకాలంలో జరిగిన లావాదేవీలపై ఆరా తీయనుంది. ఈ కేసు విచారణలో భాగంగా రిజిస్ట్రేషన్ లావాదేవీలు నిర్వహించిన రైతులకు ఇప్పటికే రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేసింది. జిల్లాలో మొత్తం భువనగిరి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో మొత్తం 17 మండలాలు ఉన్నాయి. వీటిలో భువనగిరి, బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి, బొమ్మలరామారం, వలిగొండ, తదితర మండలాలు హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్నాయి. భువనగిరి మండలంలోని రాయిగిరితోపాటు యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాలు వైటీడీఏ పరిధిలో ఉన్నాయి. ఈ మండలాల్లో స్థిరాస్థి వ్యాపారం జోరుగా సాగింది. భూముల క్రయవిక్రయాలు కూడా బాగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వారా జరిగిన లావాదేవీలను పరిశీలించనుంది. ఆడిట్ జరిగే జిల్లాల్లో ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఫోరెన్సిక్ ఆడిట్ నిపుణులకు సహకరించాలని ఆదేశాలు జారీచేశారు. జిల్లాల్లో ధరణికి ముందు, అనంతరం జరిగిన భూముల రికార్డుల వివరాలను సంబంధిత అధికారులకు అందించాలని ఆదేశించారు.

## రాజ్యాంగమే మనకు మార్గదర్శి...
## రిపబ్లిక్ డే ముంగిట రాష్ట్రపతి ప్రసంగం

దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలు కీలక మైలురాళ్లను సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి ప్రశంసించారు. దేశ భద్రతకు కాపలా కాస్తున్న సాయుధ బలగాల శౌర్య పరాక్రమాలను కొనియాడుతూ, 'ఆపరేషన్ సిందూర్'ను ఆమె గుర్తుచేశారు. దేశ పురోభివృద్ధికి దోహదపడుతున్న రైతులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, సైనిక, పోలీసు సిబ్బంది, వ్యాపారవేత్తలు, యువత సేవలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఎన్నికలలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలతో పాటు సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లకు నివాళులర్పించిన కార్యక్రమాలను కూడా ఆమె ప్రస్తావించారు. భారత ప్రజాస్వామ్య క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈ వార్షిక ప్రసంగం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరులకు చేరింది. ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్‌తో పాటు అన్ని దూరదర్శన్ ఛానెళ్లలో ప్రసారం చేశారు. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో రాష్ట్రపతి ప్రసంగించారు. అనంతరం, దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లు వివిధ ప్రాంతీయ భాషలలో ఈ సందేశాన్ని ప్రసారం చేశాయి. దీనివల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు తమ మాతృభాషలో రాష్ట్రపతి సందేశాన్ని వినే అవకాశం కలిగింది. గణతంత్ర భారతదేశం ఆవిర్భవించిన తొలి నాళ్ల నుంచి రాష్ట్రపతి ప్రసంగం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇది దేశ ప్రగతి, విజయాలు, సవాళ్లను సమీక్షించుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజునే మన దేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్రంగా అవతరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగం, జనవరి 26 వేడుకలకు స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందిస్తూ, ఐక్యత ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేసింది.

## పద్మ పురస్కార విజేతలకు
## సీఎం చంద్రబాబు అభినందనలు

లభించడం గర్వకారణమని చంద్రబాబు అన్నారు. అదేవిధంగా, పద్మశ్రీ పురస్కారాలు పొందిన వారందరికీ ఆయన పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. విజేతలలో యూజీసీ మాజీ ఛైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్, సినీ నటులు రాజేంద్రప్రసాద్, మురళీ మోహన్ ఉన్నారు. ఇంకా సైన్స్, ఇంజనీరింగ్ రంగాల్లో కృష్ణమూర్తి బాల సుబ్రహ్మణియన్, గడ్డమనుగు చంద్రమౌళి... వైద్య రంగంలో పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి, గూడూరు వెంకట్రావు... సాహిత్య రంగంలో వెంపటి కుటుంబ శాస్త్రి... నృత్యంలో దీపికారెడ్డిలకు అభినందనలు తెలిపారు. మరణానంతరం పద్మశ్రీ పొందిన గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), రామారెడ్డి మామిడి (పశుసంవర్ధక)ల సేవలను కూడా సీఎం స్మరించుకున్నారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించి తెలుగు జాతి ఖ్యాతిని మరింతగా వెలిగించిన ఈ ప్రముఖుల విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## సతీసమేతంగా రిపబ్లిక్ డే వేడుకలకు
## హాజరుకానున్న పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆయన అర్ధాంగి అన్నా కొణిదెల(జనవరి 26న) రాజధాని అమరావతిలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే అధికారిక కార్యక్రమంలో వారు పాల్గొంటారు. ఈ వేడుకల కోసం పవన్ కల్యాణ్ దంపతులు ఈ రోజు సాయంత్రం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అంతకుముందు వారు మహారాష్ట్రలోని నాందేడ్‌లో పర్యటించారు. అక్కడ నిర్వహించిన గురు తేజ్ బహదూర్ షాహిది సమాగమంలో పవన్ కల్యాణ్, అన్నా కొణిదెల పాల్గొన్నారు. ఆ కార్యక్రమాన్ని ముగించుకుని వారు ప్రత్యేక విమానంలో నేరుగా గన్నవరం విమానాశ్రయానికి విచ్చేశారు. అక్కడి నుంచి అమరావతికి బయలుదేరి వెళ్లారు.

## మోదీని ఆకట్టుకున్న యూఏఈ
## 'ఇయర్ ఆఫ్ ద ఫ్యామిలీ' కాన్సెప్ట్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) చేపట్టిన 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ' కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఇది భారతీయ కుటుంబ విలువలకు అద్దం పడుతోందని, కుటుంబ బంధాలను బలోపేతం చేసే గొప్ప చొరవ అని కొనియాడారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కుటుంబ వ్యవస్థలకు లభిస్తున్న గౌరవాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని గుజరాత్‌లోని చందంకి గ్రామంలో ఉన్న ఓ ప్రత్యేక సంప్రదాయాన్ని ఉదహరించారు. ఆ గ్రామంలోని ప్రజలు, ముఖ్యంగా పెద్దవారు తమ ఇళ్లలో వంట చేయరని, గ్రామంలోని సామూహిక వంటశాల (కమ్యూనిటీ కిచెన్) ద్వారా అందరూ కలిసి భోజనం చేస్తారని వివరించారు. ఈ విధానం ప్రజల మధ్య ఐక్యతను, కుటుంబ భావనను పెంపొందిస్తోందని మోదీ అన్నారు. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్‌తో జరిగిన సంభాషణను ప్రధాని గుర్తు చేసుకున్నారు. 2026వ సంవత్సరాన్ని యూఏఈ 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ'గా ప్రకటించిందని ఆయన తనతో చెప్పినట్లు మోదీ తెలిపారు. ప్రజల మధ్య సామరస్యం, సామాజిక ఐక్యతను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని యూఏఈ అధ్యక్షుడు వివరించినట్లు పేర్కొన్నారు. యూఏఈ చేపట్టిన ఈ కార్యక్రమం నిజంగా ప్రశంసనీయమని మోదీ పేర్కొన్నారు. ఇటువంటి సామాజిక, సాంస్కృతిక విలువలపై ఇరు దేశాల మధ్య చర్చలు జరగడం భారత్-యూఏఈ బలమైన సంబంధాలకు నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. 2026ను 'కుటుంబ సంవత్సరం'గా ప్రకటించిన యూఏఈ.. కుటుంబ బంధాలే దేశానికి పునాది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరాన్ని 'కుటుంబ సంవత్సరం' (ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ)గా పాటిస్తున్నట్లు యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్ ప్రకటించారు. అబుదాబిలో జరిగిన 2025 వార్షిక ప్రభుత్వ సమావేశాల సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. దేశ భవిష్యత్తు, సుస్థిరతకు కుటుంబ వ్యవస్థే పునాది అని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందని ఈ ప్రకటన స్పష్టం చేస్తోంది. ఎమిరేటీ కుటుంబాల శ్రేయస్సు, స్థిరత్వం, బలోపేతమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధ్యక్షుడు స్పష్టం చేశారు. బలమైన, సుస్థిరమైన కుటుంబాలే దేశ దీర్ఘకాలిక ప్రగతికి ఆధారం అని, కుటుంబ వృద్ధి జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన పేర్కొన్నారు. దేశ జాతీయ గుర్తింపు, భద్రత, సమృద్ధిలో కుటుంబ శ్రేయస్సు అంతర్భాగమని నొక్కిచెప్పారు. ఐక్యత, సహకారం, సానుభూతి వంటి విలువలను ప్రోత్సహించి, వాటిని భవిష్యత్ తరాలకు అందించడం కూడా ఈ కార్యక్రమ లక్ష్యాల్లో ఒకటి.

## శ్రీశైలంలో
## భక్తుల రద్దీ

కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచి క్యూలైన్లలో వేచి ఉన్న సర్వ దర్శనం భక్తులకు దర్శనానికి ఐదు గంటల సమయం పడుతుండగా శీఘ్ర అతిశీఘ్ర దర్శనాలకు మూడు, నాలుగు గంటల సమయం, ఆన్‌లైన్ స్పర్శ దర్శనం భక్తులకు రెండు గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ వైపు వచ్చి వెళ్లే వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

# 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం..





**ఆకర్షణగా నిలువనున్న పోలీస్ కవాతు,**
**శకటాల ప్రదర్శన, జాగిలాల**
**అద్భుత విన్యాసాలు...**
**పోలీస్ రిహార్సల్స్ ను పరిశీలించిన జిల్లా**
**ఎస్పీ సునీల్ షోరాణ్...**
**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు**
**జరగకుండా పటిష్ట బందోబస్తు..**
**ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు**
**తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు....**

**నంద్యాల బ్యూరో, జనవరి 25(నంది పత్రిక):–** నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా కొరకు పోలీస్ కవాతును నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్, పెరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. ముందుగా పెరేడ్ కమాండర్ జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొనగా, అనంతరం అతిధిగారి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ పరేడ్ మార్చింగ్ నిర్వహించినారు. ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్ లో పోలీస్ అధికారులు, ఏ ఆర్ పోలీసులు, సివిల్ పోలీసులు, హోంగార్డ్స్ సిబ్బంది, ఎన్ .సి .సి విధ్యార్థులు,స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని, నేడు సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు తెలియజేశారు. అనంతరం పోలీసు జాగిలాలు "హని,మార్వల్ " గ్రౌండ్ నందు చేసిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్దులను చేసింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకొని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీతో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్పీ ఎం.జావళి, రిజర్వు ఇన్స్పెక్టర్లు బాబు,మంజునాథ్, సురేష్ బాబు ఆర్ ఎస్ ఐ లు ఉమామహేశ్వర రెడ్డి,మనోహర్ లు పాల్గొన్నారు.






# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో వాహనదారులకు, భక్తులకు కీలక సూచనలు

**ఆత్మకూరు ఎంఎంవీ సత్యనారాయణ రెడ్డి..**

**శ్రీశైలం, జనవరి25(నంది పత్రిక):–** శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, భక్తుల భద్రత దృష్ట్యా రవాణా శాఖ పక్షాన ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమైన ఆదేశాలను జారీ చేశారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణం నిషిదమని, గూడ్స్ వాహనాలలో (లారీలు, ట్రాక్టర్లు, ఐషర్ బండ్లు) భక్తులు ప్రయాణించడం చట్టరీత్యా నేరమని ఆయన హెచ్చరించారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదాలకు దారితీస్తుందని, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉన్నందున భక్తులు కేవలం ప్యాసింజర్ వాహనాల్లో (బస్సులు, టాక్సీలు) మాత్రమే ప్రయాణించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిదంగా ట్రాఫిక్ మళ్లింపు బ్రహ్మోత్సవాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 1-2026 నుండి 20-02-2026 వరకు గుంటూరు వైపు వెళ్లే గూడ్స్ వాహనాలను ఆత్మకూరు, దోర్నాల మీదుగా అనుమతించబోమని తెలిపారు. ఈ వాహనాలు ప్రత్యామ్నాయంగా కర్నూలు, నంద్యాల, గిద్దలూరు మీదుగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అత్యవసర సహాయం

ఘాట్ రోడ్డులో లేదా ప్రయాణ సమయంలో వాహనాలు మొరాయిస్తే భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు సుండిపెంట, దోర్నాల ప్రాంతాలకు చెందిన మెకానిక్లు మరియు రికవరీ వాహనాల వివరాలను అందుబాటులో ఉంచామన్నారు.

సుండిపెంట మెకానిక్స్ 8985031712, 9704578781, దోర్నాల మెకానిక్స్: 9100805326, 9966500535, రికవరీ వాహనాలు 9515701600, 8500493934 ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అధికారులకు సహకరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఎం.వి.ఐ సత్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# రాష్ట్ర ప్రభుత్వం కందులకు ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు 8 వేలు.





**రైతులు మోసపోయి తక్కువ**
**ధరకు కందులను ఇవ్వొద్దు.**
**ఎపి. రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటి.**

బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో, ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేయడం మైనది.ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు సి హెచ్. మద్దిలేటీ స్వామి,పి.రామ మోహన్, శనివారం పరిశీలించడం జరిగింది. కొనుగోలు కేంద్రం దగ్గర ఉన్న రైతులను,రైతు సంఘం నాయకులు అక్కడి పరిస్థితులను రైతులను అడిగారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బేతంచెర్ల మండలం లోని అన్ని గ్రామాలలో కంది పంటను సుమారు 30 వేల ఎకరాలలో సాగు చేశారని, కొనుగోలు కేంద్రాలు రంగాపురంతో పాటు,ప్రతి గ్రామంలోనూ ఏర్పాటుచేస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు.ఇతర గ్రామాలనుండి ఇక్కడికి కందులు తీసుకొని రావాలంటే రవాణా ఖర్చుల భారం పడుతుందన్నారు. ఈ సంవత్సరంలో అధిక వర్షాలు కురువడం వల్ల,పంటదిగుబడి బాగా తగ్గిందన్నారు. ప్రభుత్వం ఎకరాకు ఆరు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తుందని, తేమ శాతం 12 కు మించి ఉంటే అధికారులు తీసుకోవడం లేదని జల్లాడ వేస్తే చాలా నష్టపోవలసి వస్తుందని రైతులు క్వింటాకి 130 రూపాయలు ఖర్చవుతుందని వాపోయారు. రైతు సంఘం నాయకులు అధికారులతో మాట్లాడుతూ హమాలీ ఖర్చు ప్రభుత్వమే భరించాలని, రవాణా చార్జీలు ప్రభుత్వమే భరించాలని, రైతులు అధిక వర్షాల వల్ల చాలా నష్టపోయారని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఆలస్యం చేసినందువలన,రైతులు దళారులకు తక్కువ రేటుకు అమ్ముకొని నష్టపోయారని, ఉన్న కొంతమంది రైతుల కందులను ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,అధికారులకు తెలిపారు.మార్క్ ఫెడ్ అధికారులు మాట్లాడుతూ తేమశాతం 12 ఉన్న,ప్రతి రైతు కందులను కొనుగోలు చేస్తామని, రోజుకు 40 క్వింటాలు కొనుగోలు చేస్తున్నామని, ఇంతవరకు 15 వందల క్వింటాల్లు కొనుగోలు చేశామని, రైతుసంఘము నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ అధికారులు, రైతులు, హమాలీలుపాల్గొన్నారు.

# గన్ మిస్ ఫైర్ తో కానిస్టేబుల్ పెద్దయ్య మృతి



**డోన్, జనవరి25(నంది పత్రిక):–** డోన్ రైల్వే స్టేషన్ లో ఏ ఆర్ కానిస్టేబుల్ పెద్దయ్య(49) ప్రమాదవశాత్తు గన్ మిస్ఫైర్ అయి మృతి చెందారు. గత రాత్రి డ్యూటీ ముగించుకొని వేకువజామున మూడు గంటలకు జి ఆర్ పి అవుట్ పోస్ట్ కార్యాలయంలో గన్ సరెండర్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు గన్ ఫైర్ అయ్యి మృతి చెందడం జరిగిందని. గుంతకల్లు రైల్వే జి ఆర్ పి డిఎస్పి శ్రీనివాస్ ఆచారి. కర్నూల్ రైల్వే సర్కిల్ సీఐ శ్రీనాథ్ రెడ్డి.డోన్ జిఆర్పిఎస్ఐ బిందు మాధవి తెలిపారు. ఇతను సి బెలగల్ ప్రాంతానికి చెందిన వారు ప్రస్తుతం కర్నూల్లో నివాసం ఉంటున్నారు. ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం కింద కుటుంబానికి లక్ష రూపాయలు అందించారు. మృతునికి భార్య సునీత ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# నంద్యాల జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్

**-17 సంవత్సరాల లోపు బాల బాలికల చదరంగం పోటీలు**

**-ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . (నంది పత్రిక ):**ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఆదివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా స్థాయి 17 సంవత్సరాల లోపు బాల బాలికల ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభమైంది.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ అధ్యక్షులు, కామినేని పల్లె సర్పంచ్ మేరువ చిన్న నరసింహారెడ్డి చదరంగం బోర్డ్ పై పావులు కదిలించి లాంఛనంగా టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ మేధాశక్తిని పదును పెడుతుందన్నారు. విద్యార్థులలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సాయి పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని అన్నారు.మేరువ చిన్న నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారాగెలుపు,ఓటములను స్వీకరించే ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. గెలిచినవారు మళ్లీ గెలవాలని, ఓటమి చెందిన వారు నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో గెలుపు సాధించడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్, నరసింహారెడ్డి, నాగేశ్వరరెడ్డి, క్రీడాకారులు వారి శిక్షకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రథసప్తమి వేడుకలలో ఎమ్మెల్యే బుడ్డా



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 25 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో ఆదివారం నాడు జరిగిన రథసప్తమి వేడుకలలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. హిందూ సాంప్రదాయంలో సూర్యభగవానుడి జన్మదిన సందర్భంగా జరుపుకునే ప్రత్యేక పండుగ. మహా శుద్ధ సప్తమి నాడు వచ్చే ఈ రోజున సూర్యుడు తన ఏడు గుర్రాల రథంపై ఉత్తరాయన దిశగా ప్రయాణాన్ని వేగవంతం చేస్తాడని దీనివల్ల ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యం ప్రసాదిస్తాడని నమ్ముతారు. భక్తులు సూర్యనారాయణుడిని పూజించి దానధర్మాలు చేయడం ద్వారా తేజస్సుతో పాటు ఆయురారోగ్యాలు పొందుతారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన రథసప్తమి సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పార్నపల్లి గ్రామంలో సూర్య దేవాలయంలో ని సంజ్ఞ దేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. జిల్లాలో సూర్య భగవానుడి ఆలయం ఒక్క బండి ఆత్మకూరు మండలంలోని పార్నపల్లి గ్రామంలోని ఉండటం విశేషంగా చెప్పుకోవచ్చు.

# ధర్మేంద్రకు పద్మవిభూషణ్... మమ్ముట్టికి పద్మభూషణ్

కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఈ ఏడాది సినీ రంగానికి చెందిన ఇద్దరు దిగ్గజ నటులకు అరుదైన గౌరవం దక్కింది. దివంగత బాలీవుడ్ నటుడు ధర్మేంద్రకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ (మరణానంతరం) లభించగా, మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి పద్మ భూషణ్‌కు ఎంపికయ్యారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులను గౌరవిస్తూ కేంద్రం ఈ జాబితాను విడుదల చేసింది. పద్మ విభూషణ్ పురస్కారానికి మొత్తం ఐదుగురిని ఎంపిక చేయగా, వారిలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్‌కు కూడా మరణానంతరం ఈ గౌరవాన్ని ప్రకటించారు. ఇక పద్మ భూషణ్ పురస్కార గ్రహీతల్లో ప్రఖ్యాత గాయని అల్కా యాగ్నిక్, తెలుగు వారికి సుపరిచితులైన క్యాన్సర్ వైద్య నిపుణులు, ఎన్నారై డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

# చట్టసభల్లో జనాభా దామాషాలో ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలి




## రిటైర్డ్ డీజీపీ ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త జే పూర్ణచందర్రావు

కర్నూలు, నంది పత్రిక.... 'కెనరా బ్యాంకు ఓబీసీ ఉద్యోగులు ప్రమోషన్లలో రిజర్వేషను , క్రీమీ లేయర్ తొలగింపు మరియు ఇతర డిమాండులు నెరవేరక పోవడానికి ప్రధాన కారణం లోకసభలో కేవలం 24 శాతం ఎంపీలు ఉండడం కారణ0. రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి. ఓబీసీల్లో చెఎతన్యం వెల్లివిరుస్తోన్న ప్రస్తుత తరుణంలో ప్రతి బీసీలో తమ వెనుకబాటుతనానికి కారణమేమిటన్న ఆలోచనల కదలిక వస్తోంది.' ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో ఉన్న ఓ బీసీలు చైతన్యం కావాలని రిటైర్డ్ డీజీపీ ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త జె పూర్ణచందర్రావు పిలుపునిచ్చారు. ఇండిపెండెంట్ కెనరా బ్యాంక్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మొదటి సర్వసభ సమావేశం ఆదివారం కర్నూలు పట్టణంలోని ఓ ప్రైవేటు హోటల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త శ్రీ జె. పూర్ణచంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ లో బీసీల జనాభా ముస్లింలను మినహాయిస్తే 45 శాతం ఉంది ముస్లింలతో కలుపుకొని 52 శాతం ఉంది. కానీ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 175 మంది ఎమ్మెల్యేలు ఉంటే అందులో బీసీల ఎమ్మెల్యేలు ఉన్నది 40 మంది మాత్రమే. ముస్లింలు ముగ్గురు మాత్రమే ఏపీ కేబినెట్ లో 26 మంది మంత్రులు ఉంటే కేవలం బీసీ మంత్రులు ఎనిమిది మంది మాత్రమే. ఇక బీసీలకు రాష్ట్రంలో ఎక్కడ న్యాయం జరుగుతుందో చెప్పాలి. నాడు మండల్ కమిషన్ కోసం బీసీలు ఆందోళన చేస్తే.. వెంటనే బీజేపీ ఎల్ కే అద్వానీ సారథ్యంలో రాముడు పేరుతో కమండల్ రథయాత్ర చేసి పక్కదారి పట్టించారు . బీసీల గురించి ఏ పార్టీ కూడా ఉద్యమించలేదు ఎందుకంటే అవి కమ్మ రెడ్డి నాయకుల పార్టీలు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10 రోజుల్లో 10% ఎంత వేగంగా ఇచ్చింద్రు అనేదే అగ్రవర్ణ పార్టీల ఆధిపత్యానికి నిదర్శనం..' అని పూర్ణచంద్రరావు గుర్తు చేశారు. 'ఈ సమాజం నాకు చాలా ఇచ్చింది మంచి హోదానిచ్చింది ఇంకేం హోదాలో నాకు అక్కర్లేదు. బీసీల రాజ్యాధికారం కోసం కొట్లాడుతాన్ని స్పష్టం చేశారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు పది రోజులలో ప్రధాని మోడీ ఇస్తే సీఎంలు అందరూ.. తమిళనాడు మినహా తమ కులాల వారి కోసం అమలు చేశారు కానీ ఇక్కడ తెలంగాణ సీఎం బీసీ లకు 42% రిజర్వేషన్ ఇస్తే పీఎం ఎందుకు ఓకే అనట్లేదు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జాతీయ నాయకులు & రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ కర్నూలు మాజీ ఎంపీ సంజీవ్ కుమార్ సింగారి బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం



మంత్రాలయం , జనవరి 25,మంత్రాలయం మండలం లోని రచ్చుమర్రి గ్రామంలో బోగా వీరేష్ మరణించడంతో ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమిరెడ్డి అన్నారు. ఆదివారం రచ్చమర్రి గ్రామానికి చేరుకుని బోగా వీరేష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల తరుపున తక్షణ సహాయం కింద రూ 10 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా, వైఎస్సార్సీపీ నాయకులు రోగప్ప, బొజ్జప్ప, నారయణ, తదితరులు ఉన్నారు

# ప్రాతకోటలో 'రాయలసీమ హక్కుల సాధన సభ'

## భూ నిర్వాసితులతో "త్యాగాలకు వెలకడితే..మా త్యాగాలకు లేదా విలువ" పాటను విడుదల చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి

నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . (నంది పత్రిక ):శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం వేలాది ఎకరాల భూమిని త్యాగం చేసిన రైతులకు నేటికీ న్యాయం జరగలేదు. లక్షలాది మంది నిరాశ్రయులై ఇతర ప్రాంతాలలో వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని విస్మరించారు. ముంపు గురై ఇతర ప్రాంతాలలో నిర్మించుకున్న కాలనీలలో రోడ్లు, త్రాగునీరు లాంటి మౌలిక వసతులు పూర్తిగా కల్పించలేదు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఎంతో అభివృద్ధి చెందింది కానీ ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన ప్రజల జీవితాలు మాత్రం ఇంకా చీకట్లోనే మగ్గుతున్నాయి. ప్రాజెక్టు వలన రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని భావిస్తే సాగునీరు కాదు..కనీసం త్రాగునీటిని కూడా పూర్తి స్థాయిలో ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పగిడ్యాల మండలంలోని నిర్వాసిత ప్రాతం అయిన ప్రాతకోట గ్రామంలో ఆదివారం " రాయలసీమ హక్కుల సాధన సభను " రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్వహించింది. ఈ సభకు నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొని సాగు, త్రాగునీటి సమస్యలను, ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఇంటికి ఉద్యోగ ఇవ్వాలనీ, నిర్వాసితులకు హామీ ఇచ్చిన భూములను అందించాలని, నిర్వాసితులకు విద్య, వైద్య, ఉపాధి, సంక్షమ దిశగా ప్రత్యేక ప్యాకేజి అమలు చేయాలని నిర్వాసితులు డిమాండ్ చేసారు. గ్రామ పెద్ద అంబటి మోక్షేశ్వరరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని ధారపోసిన నిర్వాసితులకు న్యాయం జరిగేది ఎప్పుడని బొజ్జా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అమరావతిలో రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక ప్యాకేజి, స్థానికులకే ఉద్యోగ అవకాశాలతో పాటు అన్ని అవకాశాలు కల్పిస్తోన్న ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన రైతులను విస్మరిస్తోందని విమర్శించారు.పాలకుల దృష్టి అంతా పోలవరం, అమరావతి మీదనే తప్ప అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను వెలకట్టిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకపాత్ర అయిన శ్రీశైలం ప్రాజెక్టు భూ నిర్వాసితుల త్యాగాలు కనిపించడం లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భూ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని లేని పక్షంలో భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని బొజ్జా హెచ్చరించారు. ఈ సంద నిర్వాసితుల కష్టాలను ప్రతిబింబించేలా రూపొందించిన "త్యాగాలకు వెలకడితే.. మా త్యాగాలకు లేదా విలువ" అనే ప్రత్యేక గీతాన్ని నిర్వాసితుల చేతుల మీదుగా ఆడియో పాటను విడుదల చేశారు. ఈ పాటకు చిన్నారులు చేసిన నృత్యం సభికులను కదిలించింది.ఈ సభలో వెంకటరెడ్డి, రైతు నాయకులు నస్రుల్లాఖాన్, నందిరైతు సమాఖ్య అధ్యక్షుడు బెక్కం రామసుబ్బారెడ్డి, నీటి మునక నిర్వాసితులు నారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, దివాన్, యాగంటి బసవేశ్వర రైతు సంఘం కన్వీనర్ యం.సి.కొండారెడ్డి, న్యాయవాది అసదుల్లా ప్రజాస్వామ్య పరిరక్షణ హక్కుల వేదిక నాయకులు రామకృష్ణారెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు భాస్కర్ రెడ్డి, కర్నూలు జల సాధన సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పేద రోగుల కోసమే ఉచిత వైద్య శిబిరాలు..

## పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ సభ్యుడు పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి







### కోసమే ఉచిత వైద్య శిబిరాలు.. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ సభ్యులు... పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా 64వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 25 ( నంది పత్రిక ) పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో సంజామల మండలం మంగంపల్లెలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 63వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తల్లిదండ్రుల నుండి తనకు వచ్చిన 10 ఎకరాల పొలాన్ని పేదల కోసమే కేటాయించినట్లు చెప్పారు. తన పదకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరపున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డినీ సేవలు అభినందనీయమనీ అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు.

63వ మెగా వైద్య శిబిరంలో 1500 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# ఓటర్ల దినోత్సవం సందర్భంగా మహిళా విశ్వవిద్యాలయం గ్రౌండ్ నుంచి

## ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం వరకు ఓటు హక్కు అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..



### 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి.. యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలి ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ మై ఇండియా మై ఓటు అనే థీమ్ తో ముందుకు వెళ్లాలి 18 సంవత్సరాల నిండిన యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి : నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య

తిరుపతి, చీఫ్ బ్యూరో జనవరి 25 నంది పత్రిక: ఓటు యొక్క ప్రాధాన్యత గురించి తెలిసికొని ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అన్నారు... ఆదివారం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం నందు 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, మునిసిపల్



కమిషనర్ మౌర్య, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్.ఉమ, ాజు=ూ, దీూా, శీజూవతీష్శీతీం తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని అందరి చేత ఎన్నికల ప్రతిజ్ఞ చేయించారు.

**ఓటు హక్కు గురించి అవగాహన కల్పించేలా జిల్లా కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ మౌర్య, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్, విద్యార్థులు తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు..**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను తెలిసికొని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.. మన దేశ జనాభా సుమారు 150 కోట్లు దాటిందని ఎక్కువ శాతం ఓటర్లు మన దేశంలో ఉన్నారు. ప్రపంచం లోని అతి పెద్ద ప్రజాస్వామ్యం భారత దేశశీలో అతిపెద్ద ఓటర్స్ ఉన్నారు, వివిధ భాషలు, సంస్కృతులు కలిగిన భారత దేశంలో ఎలాంటి నిపక్షపాతం లేకుండా సీరియస్ గా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 1951 సంవత్సరంలో మొట్టమొదటి ఎన్నికల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఔవర్వతీఅ కంట్రీలో మహిళలకు ఓటు హక్కు లేదని, తర్వాత 21 సంవత్సరాలకి ఓటు హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అతిపెద్ద సంస్థ ఎదిగింది అని ఎంతోమంది గొప్ప ఎలక్షన్ కమిషనర్లు ఉన్నారని తెలిపారు. వారి ఆధ్వర్యంలో ఇండియాలో జరుగుతున్న ఎన్నికల తీరును ఇతర దేశాల వారు కూడా గమనించడం జరిగిందని తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని రోజురోజుకు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలి మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకున్న వారి యొక్క వివరాలను వన్ మినిట్ లో తెలుసుకుని అవకాశం వారి వివరాలు తెలుసుకునేంత టెక్నాలజీ పెరిగిందని తెలిపారు. ఎవరి ఓటును తొలగించే అవకాశం ఉండదని తెలిపారు. అర్బన్ లో ఓటు హక్కు వినియోగించుకు కొనిశాతం ఎక్కువ శాతం ఉందని, పట్టణాల్లో కూడా ఓటు హక్కు శాతం పెరిగేలా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లలు యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని మిమ్మల్ని పాలించే వారిని పారదర్శకంగా ఎన్నుకునే అవకాశం మీ చేతుల్లో ఉందని తెలిపారు. చాలా ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ఏటా జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు.పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య దేశం లో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్య మైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎన్నో ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మై ఇండియా మై ఓటు హక్కు అనే థీమ్ తో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, ఈ సంవత్సరం మై ఇండియా మై ఓటు అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. యువత ఓటు హక్కును వినియోగించుకునే వారి శాతం ఎక్కువ ఉండాలని ఓటరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం అనే విషయాల పైన అవగాహన కలిగి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకురావడం జరిగిందని ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది చాలా ముఖ్యమైనదని ప్రతి ఒక్కరు ఓటరుగా గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కార్యక్రమాలలో ప్రతిభ కనపరిచిన జూతీఘవ్ఱఅవ ప్రశంస పత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు.. జాతీయ ఓటర్ల దినోత్సవం అంశంపై కాంపిటీషన్లో పాల్గొనీ విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు జిల్లా కలెక్టర్ అందచేశారు. గత కొన్ని ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్ కు జిల్లా కలెక్టర్, కమిషనర్ మౌర్య తో కలిసి ఘనంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్షన్స్ సూపర్డెంట్ రమేష్ బాబు, తాసిల్దార్ సురేష్ బాబు, పవన్, విద్యార్థులు,సీనియర్ సిటిజన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సోమవారం 26 - 01 -2026

# విలువైన ఓటుహక్కు సద్వినియోగం మన బాధ్యత !






### యువ ఓటర్లకు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా సందేశం

### ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న ఓటరు దినోత్సవ భారీ ర్యాలీ

**కడప, చీఫ్ బ్యూరో జనవరి 25 నంది పత్రిక:** ప్రజాస్వామ్య దేశంలో విలువైన ఓటుహక్కును వినియోగించుకోవడం పౌరులుగా మన బాధ్యత అని.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చుకోవాలని జిల్లా జేసీ డా. నిధి మీనా పిలుపునిచ్చారు.

ఆదివారం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సభాభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జేసీ డా. నిధి మీనా తోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జేసీ మాట్లాడుతూ.. 1950 సంవత్సరం 25వ తేదీన భారత ఎన్నికల సంఘం (సీఈసీ) ఏర్పడిన నాటి నుండి.. ప్రతి ఏడాది జనవరి 25న వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం 2011 జనవరి 25వ తేదీ నుండి.. భారత ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆనవాయితీగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటును యావత్ భారతావనికి స్ఫురణకు తెచ్చేలా, ఓటు హక్కు విలువను చాటి చెప్పేలా ఈ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. కొత్త ఓటర్లను ప్రోత్సహించడం, వోటింగ్ నమోదు సులభతరం చేయడమే ఈ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును పొంది, బాధ్యతగా.. ఓటుహక్కుని వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా.. అమూల్యమైన, విలువైన ఓటుహక్కును సద్వినియోగించుకుని.. ప్రజాస్వామ్య దేశంలో పటిష్టమైన నాయకులను ఎన్నుకోవాలని ఆమె సందేశం ఇచ్చారు. జిల్లాలో ప్రస్తుతం 18,92,995 మంది ఓటర్లు ఉన్నారని.. వీరంతా ఓటును తమ హక్కుగా గుర్తించడంతో పాటు.. తమ బాధ్యతగా భవించాలన్నారు. అర్హత ఉన్న వారంతా ఖచ్చితంగా అవగాహనతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా.. పటిష్టమైన నాయకున్ని ఎన్నుకున్న వారవుతారన్నారు. తద్వారా సమాజానికి ఉపయోగపడే నాయకుల పరిపాలన అందుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో 100 % ఓటింగ్ నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జేసీ ఓటర్లను కోరారు.కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ... ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలన్నారు. ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా ఎన్నికలు వచ్చినప్పుడు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించినప్పుడే మంచి నాయకులు ఎన్నికై దేశ అభివృద్ధికి దోహదపడిన వారవుతారని తెలిపారు.

**అనంతరం.. కార్యక్రమానికి హాజరయిన వారు..** "భారతదేశ పౌరులమయిన మేము విశ్వాసంతో.. మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయిత నిష్పక్షపాత ఎన్నికల ప్రాబవాన్ని నిలబెడుతామని.. మతం, జాతి, కులం, వర్గం, భాష వంటి తేడాలు లేకుండా.. ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా.. ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటువేస్తాం.." అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలో కొత్తగా ఓటు హక్కుకు అర్హత పొందిన పలువురు యువతీ యువకులకు.. జిల్లా జేసీ, తదితర ముఖ్య అతిధులు నూతన ఈ-ఎపిక్ కార్డులను అందజేసీ వారిని అభినందించారు. అలాగే.. పలువురు సీనియర్ ఓటర్లను ముఖ్య అతిధులు శాలువతో సత్కరించారు. కార్యక్రమానికి ముందుగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని... జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముద్ర డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, బీఎల్ఓలు, జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు సీనియర్ ఓటర్లు, యువ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న ర్యాలీ...:లి 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ లో ర్యాలీని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్లలో అవగాహనను పెంచే ప్లకార్డులు, నినాదాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో జేసీ డా. నిధి మీనా, ఆర్డీవో జాన్ ఇర్విన్, కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సచ్చంద సంస్థల ప్రతినిధులు, సీనియర్ ఓటర్లు, యువ ఓటర్లయిన కళాశాల విద్యార్థులు, తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## సోమవారం రిపబ్లిక్ డే --మాంసం విక్రయాలు చేయ రాదు.

### నగర పంచాయితీ కమీషనర్ హెచ్చరిక.



**బేతంచెర్ల జనవరి 25 ( నంది పత్రిక ).** మనదేశ దేశ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా, సోమవారం బేతంచెర్ల పట్టణంలో అన్ని రకాల మాంసం విక్రయాలు నిర్వహించ కూడదని బేతంచెర్ల నగర పంచాయితి కమీషనర్ హరిప్రసాద్ మాంసం విక్రయించే దుకాణా దారులకు తెలిపారు. ఎవరైనా మాంసం అమ్మితే వారిపై తగు చర్యలు తీసుకొనబడునని తెలిపారు. మాంసం అమ్మే వారందరికీ నగర పంచాయితీ సిబ్బంది తెలియ జేశారు. మన అందరి గణ తంత్ర పండుగను గుర్తుంచుకొని, ఆందరూ సంతోషంగా రిపబ్లిక్ డే ను జరుపుకొనలెనని అన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటు అత్యంత కీలకం

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాధ




**మంత్రాలయం , జనవరి 25, -** ప్రజాస్వామ్యానికి ఓటు అత్యంత కీలకమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం తహాశీల్దార్ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. ముందుగా తహాశీల్దార్ కార్యాలయం పాఠశాల , కళాశాల విద్యార్థులకు చర్చా పోటీలు మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించి , అందులో ఉత్తీర్ణులకు సాధించిన విద్యార్థులు బహుమతుల ను అందజేశారు. విద్యార్థులతో కలసి ప్రధాన రహదారిపై మానవహారం గా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ ఓటర్లకు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానం .ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రమాదేవి, ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ గురురాజారావు , వీఆర్వో లు భీమన్న గౌడ్ , భీమయ్య సిబ్బంది వీరేష్, ఎర్రప్ప లు పాల్గొన్నారు

## రేపటి నగరపాలక పిజిఆర్‌యస్ రద్దు

### 27న డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం



**కర్నూలు నంది పత్రిక...** ప్రతి వారం నగరపాలక సంస్థలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్‌యస్) కార్యక్రమాన్ని, సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలకు నిరంతర పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో, దీనికి ప్రత్యామ్నాయంగా మంగళవారం "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 09:00 గంటల నుండి 10:00 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలు తమ కాలనీలకు సంబంధించిన తాగునీటి సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య సమస్యలు తదితర మౌలిక వసతుల సమస్యలను ఫోన్ ద్వారా నేరుగా తెలియజేయవచ్చని సూచించారు. 08518221847 నెంబర్‌కు కాల్ చేసి సమస్యలను తెలుపవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## తూడుచర్ల సర్పంచ్ బాల మద్దిలేటిని పరామర్శించిన...మాండ్ర గిత్త,



**జూపాడుబంగ్లా:జనవరి: 25 :(నంది పత్రిక ):** జూపాడు బంగ్లా మండల పరిధిలోని తుడుచర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటిని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు తుడిచెర్ల లోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. బాల మద్దిలేటి కి ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. అదే గ్రామానికి చెందిన టిడిపి బూత్ కన్వీనర్ సంపత్ కుమార్ కు ఇటీవల స్టంట్ వేయడం జరిగింది ఆయనను కూడా మాండ్ర, గిత్త లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యుల సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. ఎమ్మెల్యే మాండ్ర వెంట రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నందికొట్కూర్ టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మిడుతూర్ టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, పగి డ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, నల్లబోతుల రాముడు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక హక్కులకై ఉద్యమించాలి

### ఐ ఎఫ్ టి యూ నగర జనరల్ కౌన్సిల్

### మౌర్య హాస్పిటల్ డైరెక్టర్ డా.వసీం హసన్ రాజా




**కర్నూలు నంది పత్రిక.....**కార్మిక హక్కులకై ఉద్యమించాలని మౌర్య హాస్పిటల్ డైరెక్టర్ డా.వసీం హసన్ రాజా పిలుపునిచ్చారు. స్థానిక కర్నూలు నగరంలో ఐ ఎఫ్ టి యూ నగర జనరల్ కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిల్ కు నగర అధ్యక్షుడు మనోహర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మౌర్య హాస్పిటల్ డైరెక్టర్ డా.వసీం హసన్ రాజా గారు, ఐ ఎఫ్ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకప్ప మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో రెండో విడత అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటులో తనకున్న బలంతో 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోతున్నట్లు ప్రకటించిందని అన్నారు. 8 గంటల పని దినాన్ని సాధించడానికి కార్మిక వర్గం అనేక సమస్యల పోరాటాలు చేసిందని కానీ నేడు బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని చేయాలని కార్మికల శ్రమ దోపిడీ చేయడానికి ఉందని అన్నారు. ప్రతి కార్మికులకు కనీస వేతనం 30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం రంగాల కార్మికులకు రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆటో మోటార్, హమాలి రంగాలకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, పాత ఉపాధి హామీ పథకం రోజులు పెంచి అమలు చేయాలని, డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోట్ల రద్దుకే సాగే నిరంతర పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 12 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి వెంకటస్వామి, పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ఐ ఎఫ్ టి యూ నాయకులు నరసన్న, సురేష్ నాయక్ తిరుపాల్, రవి, మల్లికార్జున, అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా నాయకుడు రాజు మొదలైన వారు పాల్గొన్నారు .

**నూతన కమిటీ ఎన్నిక** : అధ్యక్షులుగా సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి టి.తిరుపాల్, ఉపాధ్యక్షులు బాబు,సహాయ కార్యదర్శులుగా మల్లికార్జున, విజయ్ కోశాధికారిగా రవి, సభ్యులుగా నాని,రాజు, అంజి, వీరష్, కలందర్ తో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజలు పాల్గొనాలి

### కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక.....** దేశ గౌరవం, రాజ్యాంగ విలువలను ప్రతిబింబించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే వేడుకల్లో నగర ప్రజలు పాల్గొనాలని కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం 7:30 గంటలకు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు హాజరవుతారని తెలిపారు. అలాగే నగరంలోని వివిధ రంగాల ప్రముఖులు, సాధారణ ప్రజలు సైతం వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యతను, ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేసే పవిత్రమైన రోజని కమిషనర్ అన్నారు.






## రైతుల సంక్షేమానికి ఎ.పి.ఎం.ఐ.పి కార్యాలయం నుండి మరింత సమర్థవంతంగా సేవలందించాలి







### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక.....**రైతుల సంక్షేమానికి ఎ.పి.ఎం.ఐ.పి కార్యాలయం నుండి మరింత సమర్థవంతంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎ.పి.ఎం.ఐ.పి పిడి ని ఆదేశించారు..ఆదివారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో పునరుద్ధరణించిన ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకము కార్యాలయమును కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా

రైతులకు నీటి వినియోగంలో ఆదా కలిగి, పంట దిగుబడులు పెరుగుతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులకు సూక్ష్మ నీటి సాగు పరికరాలు, రాయితీలు మరియు సాంకేతిక సలహాలను మరింత చేరువ చేయాలన్నారు. డ్రిప్ స్ప్రింక్లర్ పై రైతులకు

అవగాహన కల్పించేందుకు గాను కార్యాలయంలో ఏర్పాటు చేసిన ట్రైనింగ్ సెంటర్ ను కలెక్టర్ స్వయంగా పరిశీలిస్తూ, డ్రిప్ స్ప్రింక్లర్ ఏర్పాటు పై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎ.పి.ఎం.ఐ.పి పిడి ని ఆదేశించారు..

కార్యక్రమంలో ఎ.పి.ఎం.ఐ.పి పిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, ఏపిడి ఫిరోజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం.





## కార్యకర్తలకు అండగా ఉంటాం. నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలిగా గౌరు చరితారెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్.ఎం.డి.ఫిరోజ్.

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 25 ( నంది పత్రిక ) తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని,కార్యకర్తలకు అండగా నిలుస్తామని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్,అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు.నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం చాపిరేవుల గ్రామంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జయసూర్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలిగా గౌరు చరిత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ఎండి ఫిరోజ్ మరియు జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ పట్ల నిబద్ధతతో ఉంటూ, జిల్లాలో టిడిపి బలోపేతానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రమాణ స్వీకారం పూర్తి చేసుకున్న నూతన కార్యవర్గాన్ని మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్దన్ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్ఠం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నూతన కార్యవర్గం చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.







# చారిత్రాత్మక నేషనల్ పీపుల్స్ పార్లమెంట్ విజయవంతం

## భారత పార్లమెంట్ కు దశదిశా నిర్దేశించిన నేషనల్ పీపుల్స్ పార్లమెంట్.



కర్నూలు నంది పత్రిక..... శనివారం బెంగళూరులో ముగిసిన చారిత్రాత్మక నేషనల్ పీపుల్స్ పార్లమెంట్ విజయవంతంకావటం చరిత్రత్మకం. భారత దేశ పార్లమెంట్ చరిత్రలో ఒకజాతి భవిష్యత్ ను నిర్ణంచే జాతీయ విద్యా విధానం2020 దేశంలోని విద్యావేత్త లతో విద్యారంగనిపుణులచే చర్చించి దేశవ్యాప్తంగా చర్చకుపెట్టి ప్రజా అభిప్రాయాలనుకూడా పరిగనన లోనికి తీసుకోవటం పార్లమెంట్ లో కుడా చర్చించి ఆమోదం పొందటం సంప్రదాయం. అదే ప్రజాస్వామ్య విధానం కూడా. ఐతే అందుకు భిన్నంగా ఒకజాతీయ విద్యావిధనాన్ని కనీసం పార్లమెంట్ లోచర్చించకుండాఅప్రజాస్వామ్యపద్ధతిలో కొద్దిమంది కాబినెట్ సభ్యులతో ఆ మోదింపాచేసుకోవటంతోనే ప్రజాస్వామ్య విలువలకు రాజ్యాంగ విలువలకుపాతర వే యటం జరిగింది.ప్రత్యేకంగా 2020లో విద్యను కేంద్రీ కృతం చేయటం, ప్రైవేటకరణ్, అప్రజాస్వామ్య,కార్పొటీకర నచేసారు. రాష్ట్రాల హక్కులను కుడా హరించేవిధంగా విద్యలో శాస్త్రీయ అవగాహన లేకుండా చేసారు. గత 5 సంవత్సరాల క్రితం ప్రజా ప్రయోజనానికి భిన్నంగా ఉన్న నూతన విద్యా విధానం 2020 లో మార్పులు చేయాలని , నాటి నుంచి నేటివరకు అనేక రూపాలలో కేంద్ర ప్రభుత్వాన్ని ఆయా రాష్ట్రాలలోని ప్రభుత్వాలని కోరుతూ వివిధ రూపాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించాశీ. మన రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను నిర్వహించాము . నూతన విద్యా విధానం 2020కి ప్రత్యామ్నాయంగా ఒక ప్రజా విద్యా విధానాన్ని రూపొందించే క్రమంలో భాగంగా సంవత్సర కాలంగా దేశవ్యాప్తంగా విస్తృతమైన చర్చలు చేపట్టి నిన్నటి రోజున ప్రొఫెసర్ సచ్చిదానంద సిన్హా స్పీకర్ గా బెంగళూరులో జరిగిన నేషనల్ పీపుల్స్ పార్లమెంటులో ప్రజా విద్యా విధానం 2026 అత్యంత ప్రజాస్వామ్యయుతంగా ప్రజా విద్యావిధానం2026డ్రాఫ్ట్ ను ఆమోదించడం జరిగింది. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రొఫెసర్ సుఖదేవ్ తోరట్, ప్రొఫెసర్ రామ్ పూలియాని, ప్రొఫెసర్ చంద్రశేఖర చక్రవర్తి, ప్రొఫెసర్ మురుగప్ప, ప్రొఫెసర్ ధ్రువ జ్యోతి ముఖర్జీ , ప్రొఫెసర్ సౌమిత్రో బెనర్జీ , ప్రొఫెసర్ డివిఆర్ సాయి గోపాల్, అఖిల భారత అధ్యక్షులు శ్రీ ప్రకాష్ ఎన్ షా అఖిలభారత ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ తరుణ్ కాంతి నస్కర్ లతో పాటు వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, మేధావులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి 1000 మంది మెంబర్ ఆఫ్ పీపుల్స్ పార్లమెంట్ గా పాల్గొనడం జరిగింది. ఆమోదించబడిన ప్రజా విద్యా విధానాన్నిఅమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరబోయే మరో సామాజిక ప్రస్థానానికి ప్రారంభం జరిగింది. అన్నారు.

# చట్టసభల్లో జనాభా దామాషాలో ఓబీసీలకు“ రిజర్వేషన్లు ఇవ్వాలి

## - రిటైర్డ్ డీజీపీ ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త జే పూర్ణచంద్రరావు



కర్నూలు, నంది పత్రిక....... 'కెనరా బ్యాంకు ఓబీసీ ఉద్యోగులు ప్రమోషన్లలో రిజర్వేషను , క్రీమీ లేయర్ తొలగింపు మరియు ఇతర డిమాండులు నెరవేరక పోవడానికి ప్రధాన కారణం లోకసభలో కేవలం 24 శాతం ఎంపీలు ఉండడం కారణ0. రాజ్యాధికారం కోసం ఉద్యమించాలీ. ఓబీసీల్లో చెంతన్యం వెల్లివిరుస్తోన్న ప్రస్తుత తరుణంలో ప్రతి బీసీలో తమ వెనుకబాటుతనానికి కారణమేమిటన్న ఆలోచనల కదలిక వస్తోంది.' ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో ఉన్న ఓ బీసీలు చైతన్యం కావాలని రిటైర్డ్ డీజీపీ ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త జే పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఇండిపెండెంట్ కెనరా బ్యాంక్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మొదటి సర్వసభ సమావేశం ఆదివారం కర్నూలు పట్టణంలోని ఓ ప్రైవేటు హోటల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త శ్రీ జె. పూర్ణచంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ లో బీసీల జనాభా ముస్లింలను మినహాయిస్తే 45 శాతం ఉంది ముస్లింలతో కలుపుకొని 52 శాతం ఉంది. కానీ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 175 మంది ఎమ్మెల్యేలు ఉంటే అందులో బీసీల ఎమ్మెల్యేలు ఉన్నది 40 మంది మాత్రమే. ముస్లింలు ముగ్గురు మాత్రమే ఏపీ కేబినెట్ లో 26 మంది మంత్రులు ఉంటే కేవలం బీసీ మంత్రులు ఎనిమిది మంది మాత్రమే. ఇక బీసీలకు రాష్ట్రంలో ఎక్కడ న్యాయం జరుగుతుందో చెప్పాలి. నాడు మండల్ కమిషన్ కోసం బీసీలు ఆందోళన చేస్తే.. వెంటనే బీజేపీ ఎల్ కే అద్వానీ సారథ్యంలో రాముడు పేరుతో కమండల్ రథయాత్ర చేసి పక్కదారి పట్టించారు . బీసీల గురించి ఏ పార్టీ కూడా ఉద్యమించలేదు ఎందుకంటే అవి కమ్మ రెడ్డి నాయకుల పార్టీలు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10 రోజుల్లో 10% ఎంత వేగంగా ఇచ్చింద్రు అనేదే అగ్రవర్ణ పార్టీల ఆధిపత్యానికి నిదర్శనం..' అని పూర్ణచంద్రరావు గుర్తు చేశారు. 'ఈ సమాజం నాకు చాలా ఇచ్చింది మంచి హోదానిచ్చింది ఇంకేం హోదాలో నాకు అక్కర్లేదు. బీసీల రాజ్యాధికారం కోసం కొట్లాడుతాన్ని స్పష్టం చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పది రోజులలో ప్రధాని మోడీ ఇస్తే సీఎంలు అందరూ.. తమిళనాడు మినహా తమ కులాల వారి కోసం అమలు చేశారు కానీ ఇక్కడ తెలంగాణ సీఎం బీసీ లకు 42% రిజర్వేషన్ ఇస్తే పీఎం ఎందుకు ఓకే అనట్లేదు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జాతీయ నాయకులు & రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ కర్నూలు మాజీ ఎంపీ శ్రీ సంజీవ్ కుమార్ సింగారి బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకం






## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, నంది పత్రిక.....ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు హక్కు అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కలెక్టరేట్ లోని సునయ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రజలను ఉద్దేశించి ఇచ్చిన వీడియో సందేశాన్ని విన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టంగా నిర్వహించేందుకు 1950లో భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు 2011 సంవత్సరం జనవరి 25 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కర్నూలు జిల్లాలో ప్రస్తుతం మొత్తం 20 లక్షల 81 వేల ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు 10 లక్షల 24 వేల మంది, మహిళా ఓటర్లు 10 లక్షల 56 వేల మంది, అలాగే సర్వీస్ ఓటర్లు 1,600 మంది ఉన్నారని వివరించారు. ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశ ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించబడుతోందని, భారత ఎన్నికల సంఘం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు సౌకర్యవంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నూతన ఓటర్ల నమోదు కోసం ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారా సౌకర్యం కల్పించడంతో పాటు, బూత్ లెవల్ అధికారులు (బీూలు) ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను చేపడుతున్నారని తెలిపారు. గతంలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే నిర్వహించబడిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రస్తుతం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నామని వివరించారు. ఎవరికి ఓటు వేశామన్న విషయం గోప్యంగా ఉంటుందని, ఎన్నికల సంఘం ఈ అంశంలో పారదర్శకతను మరింత పెంచేందుకు నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు.కర్నూలు జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 57 శాతం మాత్రమే ఉండటం ఆవేదన కలిగించే విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదోని, పత్తికొండ డివిజన్లలో తల్లిదండ్రులు పిల్లలను వలసలకు తీసుకెళ్లడం వల్ల వారి చదువుకు ఆటంకం కలుగుతోందని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు విద్యార్థులను తమ వెంట తీసుకెళ్లకూడదని సూచించారు. జిల్లా అభివృద్ధి దశా దిశా మారాలంటే అక్షరాస్యత శాతం కనీసం 80 శాతం పైకి చేరాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పరిశ్రమలు, ఇండస్ట్రీస్ ఏర్పడుతున్న నేపథ్యంలో యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి కనీసం డిగ్రీ స్థాయి వరకు చదువుకుంటే ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగ్గా ఉంటాయని స్పష్టం చేశారు. యువత ఎక్కువగా సామాజిక మాధ్యమాలకు ఆకర్షితులవుతున్నారని పేర్కొంటూ, మాధ్యమాల ద్వారా చదువు, నైపుణ్యాభివృద్ధి వంటి మంచి విషయాలు మాత్రమే నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా విదేశీ భాషలపై పట్టు సాధించి కెరీర్‌ను బలోపేతం చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం నర్సింగ్ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శాఖ ద్వారా కొన్ని కంపెనీలతో కలిసి విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొంటూ, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెద్దలు, గురువుల మాటలను గౌరవించి విద్యార్థి దశలోనే కష్టపడితే భవిష్యత్తు సుస్థిరంగా ఉంటుందని అన్నారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలతో పోలిస్తే భారత దేశ రాజ్యాంగం అత్యంత గొప్పదని పేర్కొన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నేటి వరకు ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతున్నదని, దీనికి ప్రధాన కారణం దేశానికి ఉన్న బలమైన రాజ్యాంగం మరియు ప్రజలకు కల్పించిన ఓటు హక్కు స్వేచ్ఛ అని తెలిపారు. భారత దేశ చుట్టుపక్కల ఉన్న కొన్ని దేశాలకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజకీయ అస్థిరత కారణంగా మిలిటరీ పాలన ఏర్పడిన సందర్భాలు ఉన్నాయని, అయితే మన దేశంలో అలాంటి పరిస్థితులు రాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థ నిలబడగలిగిందంటే అది రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు, హక్కులు, బాధ్యతల ఫలితమేనని వివరించారు. ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా తనకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అనంతరం ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. అలాగే నూతన యువ ఓటర్లు మరియు సీనియర్ ఓటర్లను శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, కార్యాలయ పరిపాలన అధికారి శివ రాముడు,పాల్గొన్నారు.



# ప్రజా సహకారంతోనే నగరాభివృద్ధి వేగవంతం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## ఎన్‌హెచ్ 340సి రహదారి విస్తరణకు త్వరితగతిన చర్యలు

## మరో 4 టిడిఆర్ బాండ్ల అందజేత

## త్వరలో మరో 18 టిడిఆర్‌ల జారీ

కర్నూలు నంది పత్రిక..... ప్రజల స్వచ్ఛంద సహకారంతోనే నగరాభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో నగర పరిధిలో ఎన్‌హెచ్ 340సి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా స్థలం కోల్పోయిన ముగ్గురు బాధితులకు నాలుగు ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ (టిడిఆర్) బాండ్లను అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దామోదరం సంజీవయ్య కూడలి నుంచి నందికొట్కూరు రోడ్డు వైపునకు నగర పరిధిలో 2.34 కిలోమీటర్ల మేర 100 అడుగుల వెడల్పుతో రహదారి విస్తరణకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో మూడు టిడిఆర్‌లు, తాజాగా నాలుగు టిడిఆర్‌లు జారీ చేశామని తెలిపారు. త్వరలో మరో 18 మందికి టిడిఆర్ బాండ్లు జారీ చేసేందుకు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ప్రజల సహకారం వల్లనే రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తవుతాయని కమిషనర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు అభిరామ్, వేమన్‌రావ్ పాల్గొన్నారు.





# నేను జీవించడానికి కేవలం ఏడు రోజులు మాత్రమే ఉంది.

ఒకానొకప్పుడు,ఒక ఆశ్రమంలో ఒక సాధువు తన శిష్యులకు ఉపన్యాసం ఇస్తున్నాడు. అప్పుడే ఆశ్రమంలోకి ఒక అపరిచితుడు ప్రవేశించి సాధువును దుర్భాషలాడాడు. సాధువు ఆ వ్యక్తి వైపుచూసి,ఏమీ సమాధానమివ్వకుండా, మౌనంగా ఉన్నాడు. కాసేపటికి ఆ వ్యక్తి వెళ్లిపోయాడు.అక్కడ ఉన్న శిష్యులలో ఒకరికి ఆ మాటలు విని కోపం వచ్చింది. తన గురువు ఎందుకు స్పందించకుండా వింటూ ఉండిపోయాడని ఆ శిష్యుడికి ఆశ్చర్యం వేసింది. ఉపన్యాసం ముగిసిన తరువాత, అతను గురువు వద్దకు వచ్చి, "గురూజీ, ఆ వ్యక్తి మిమ్మల్ని క్రూరంగా తిట్టినప్పుడు, ఘోరంగా దూషించినప్పుడు మీరు మౌనంగా ఎలా ఉన్నారు? దయచేసి చెప్పండి, మీరు అలాంటి పరిస్థితిలో కూడా ఇంత ప్రశాంతంగా, నవ్వుతూ ఎలా ఉండగలిగారు? మీకు కొంచెం కూడా కోపం రాలేదు, కనీసం మీ ముఖ కవళికలు కూడా మారలేదు. మీ రహస్యం ఏమిటి?" అని అడిగాడు. సాధువు చిరునవ్వుతో, "ఆ రహస్యాన్ని ఖచ్చితంగా నీకు చెప్తాను అయితే ముందుగా, నేను నీకు మరొక ముఖ్యమైన విషయం చెప్పాలి" అని అన్నాడు.

**శిష్యుడు ఆశ్చర్యపోయాడు. "ఏమిటి గురూజీ, దయచేసి చెప్పండి" అని అడిగాడు.** సాధువు ఇలా చెప్పాడు, "నీవు ఒక వారం తర్వాత చనిపోతావు, నీజీవితపు అంతం దగ్గర పడింది"

అది విని శిష్యుడు చలించిపోయాడు. కాళ్ల కింద నుంచి నేల జారిపోయినట్లనిపించింది. ఎవరో చెబితే తను ఎప్పటికీ నమ్మేవాడు కాదేమో, కానీ ఆయన తన గురువు, ఆయన పై పూర్తి విశ్వాసం, గౌరవం ఉంది. అందువల్ల, దానిని నిజం అని నమ్మాడు, అతను జీవించడానికి కేవలం 7రోజులు మాత్రమే మిగిలి ఉంది. శిష్యుడు చాలా కృంగిపోయాడు. నిరాశా నిస్పృహ స్థితిలో సూటిగా ఆలోచించలేకపోయాడు.

కానీ తరువాత ఒక క్షణం స్థిరంగా ఉండి, ప్రశాంతమైన మనస్సుతో ఆలోచించాడు. అతను తన జీవితంలోని ఆ చివరి ఏడు రోజులు సంపూర్ణంగా జీవించాలని నిర్ణయించుకున్నాడు. తన గురువు ఆశీర్వాదంతో ఆశ్రమాన్ని విడిచిపెట్టాడు.దారిలో శిష్యుడు తన జీవితంలోని ఆ చివరి ఏడు రోజులను పూర్తిగా ఎలా సద్వినియోగం చేసుకోవాలా అనే ఆలోచనలో మునిగిపోయాడు! చాలా ఆలోచించిన తరువాత, అతను తన గురూజీ బోధనలను అనుసరించి, వినమ్రత, ప్రేమ, భగవంతుని పట్ల భక్తితో జీవించడానికి మిగిలిన ఏడు రోజులను గడపాలని నిర్ణయించుకున్నాడు. ఆ క్షణం నుండి అతని స్వభావం చాలా తీవ్రంగా మారిపోయింది! ఇప్పుడు అతను అందరినీ అత్యంత ప్రేమపూరిత హృదయంతో కలుస్తున్నాడు. దేనికీ ఎవరి పైనా కోపం తెచ్చుకోవట్లేదు! అతను ఎక్కువ సమయం దేవుడి స్మరణలో గడుపుతున్నాడు. అతను చేసిన పాపాలకు పశ్చాత్తాపపడ్డాడు, తెలిసి లేదా తెలియక ఎవరితోనైనా విభేదాలు ఉన్నా లేదా ఎవరినైనా బాధపెట్టి ఉంటే, వారందరినీ క్షమాపణ కోరాడు. తన దినచర్యను ముగించిన తర్వాత, అతను భగవంతుని స్మరణలో మునిగిపోయాడు. ఇలా ఆరు రోజుల పాటు సాగింది. ఏడవ రోజు, శిష్యుడు తన అంతః సమయానికి ముందు తన గురువును ఒకసారి చూడాలని, కలవాలని కోరుకున్నాడు. తన గురువును కలుసుకుని, అతని పాదాలను స్పృశించి, "గురూజీ, నా ముగింపు దగ్గర పడింది, నా చివరి క్షణాలు మీ వద్ద గడపాలనుకుంటున్నాను. దయచేసి చివరిసారిగా మీ ఆశీర్వాదం నాకు ఇవ్వండి!" అన్నాడు. సాధువు ఇలా అన్నాడు, "నా ఆశీర్వాదాలు నీకు ఎల్లప్పుడూ ఉంటాయి. నీవు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించు!" ఏడు రోజుల క్రితం గురువు వద్ద విన్న విషయం తర్వాత, తన గురువు నోటి నుండి అలాంటి ఆశీర్వాదం విని శిష్యుడు కలవరపడ్డాడు.

తన శిష్యుడిని ఆశీర్వదించిన తరువాత, గురువు అడిగాడు, "ఇప్పుడు చెప్పు, గత ఏడు రోజులు ఎలా ఉన్నాయి? నీవు మునుపటిలా అందరిపై కోపంగా ఉన్నావా?" ముకుళిత హస్తాలతో శిష్యుడు ఇలా జవాబిచ్చాడు, లేదు, అస్సలు కాదు, గురూజీ. నేను జీవించడానికి కేవలం ఏడు రోజులు మాత్రమే ఉంది. నేను అలాంటి పనికిమాలిన ప్రవర్తనతో వాటిని ఎలా వృధా చేయగలను? బదులుగా, నేను ప్రేమపూరిత హృదయంతో అందరినీ పలకరిస్తూ గడిపాను. నేను ఎప్పుడైనా ఎవరినైనా బాధపెట్టి ఉండినవారికి క్షమాపణ కూడా చెప్పాను." దానికి గురువు చిరునవ్వు నవ్వి, "చూడు, ఇప్పుడు నీకు నా రహస్యం తెలిసింది, నువ్వు కూడా అనుభూతి చెందావు. నేను ఏ క్షణంలో నైనా చనిపోవచ్చని నాకు తెలిసినప్పుడు, ఎవరియందైనా చెడు భావనలతో ఆ విలువైన సమయాన్ని ఎందుకు వృధా చేసుకుంటాను? బదులుగా, అందరి ఎడలా నా హృదయాన్ని తెరిచి ఉంచి, నా సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను." పశ్చాత్తాపం, పగ, తగాదాలు,వాదనలతో వృధా చేయడానికి జీవితం చాలా చిన్నది. జీవితమంతా క్షమించడం, ముందుకు సాగిపోవడమే. జీవితపు నిజమైన లక్ష్యం ఆనందం. ఎవరు ఈ ప్రగాఢమైన జీవిత రహస్యాన్ని నిజంగా అర్థం చేసుకుంటారో, వారు ఏ పరిస్థితిలోనైనా ప్రశాంతంగా ఉంటారు. జ్ఞానం అంటే ఇదే. నీ జీవితంలోని ప్రతి క్షణమూ, అదే నీ చివరి క్షణమని భావించి జీవించు!" ఈ మొత్తం ఉపాయమేమిటో శిష్యుడు వెంటనే అర్థం చేసుకున్నాడు. ఆ రోజు ప్రశాంతమైన, ప్రేమపూర్వక జీవితానికి సంబంధించిన గంభీరమైన రహస్యాన్ని తెలుసుకున్నాడు! కేవలం ద్వేషాన్ని తొలగించండి, సార్వత్రిక ప్రేమ అక్కడే ఉంటుంది.

సేకరణ – పి.వి. సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## ఘనంగా రథసప్తమి వేడుకలు.



రుద్రవరం ప్రతినిధి జనవరి 25 (నంది పత్రిక): రుద్రవరం సమీపంలో వెలిసిన శ్రీ లక్ష్మీ గోదా సమేత వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ మాట్లాడుతూ సూర్యుడు ఈరోజు నుంచి ఉత్తర దశకు తన దిశను మార్చుకుని పయనిస్తారు. అందువల్లనే రథసప్తమి వేడుకలను ఈరోజు జరుపుకుంటున్నాం. ఈరోజు నుంచి వాతావరణంలో వేడిమి ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో కోలాటం ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంగనాయకుల శెట్టి, కోశాధికారి ఈడిగి కానాల నరసింహులు పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని శవం నమోదు కేసులో.. ఒక వ్యక్తి అరెస్ట్ రిమాండ్ తరలింపు.

### రూరల్ సీఐ టి.సుబ్రహ్మణ్యం.



నందికొట్కూరు జనవరి 25( నంది పత్రిక) బ్రాహ్మణ కొట్కూరు దగ్గర హెచ్ఎన్ఎస్ పంప్ హౌస్ వద్ద వ్యక్తి శవము పడి ఉండడంతో గుర్తించిన బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్లో ఎస్సై మణికంఠ గుర్తు తెలియని శవం కింద కేసు నమోదు లో ధర్మ తేజ అనే వ్యక్తిపై కేసు రిమాండ్ పంపడం జరిగిందని రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం బ్రాహ్మణకొట్కూరు పోలీస్స్టేషన్ నందు ఎస్సై మణికంఠతో కలిసి సిఐ సుబ్రహ్మణ్యం గుర్తు తెలియని శవం కింద నమోదు అయిన కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మరియు ఆత్మకూరు ఎస్ డి పి ఓ రామంజి నాయక్ పర్యవేక్షణలో ఎచ్ ఎన్ ఎస్ ఎస్ పంప్ హౌస్ వద్ద 18 వ తేదీ గుర్తు తెలియని వ్యక్తి శవం కేసు నమోదులో విచారణ చేయడం జరిగిందన్నారు. విచారణలో గుర్తుతెలియని వ్యక్తి శవం మిట్ట కందల గ్రామానికి చెందిన ఏసేపు గా గుర్తించమని, వెల్లడిస్తూ ఈ ఘటన కు గల కారణాలను తెలిపారు. 15వ తేదీ రాత్రి 8 గంటల ప్రాంతంలో మిట్ట కందల గ్రామానికి చెందిన ధర్మ తేజ అను వ్యక్తి తాగిన మైకంలో మోటార్ సైకిల్ ఎక్కించుకొని అల్లూరు నుండి తిరిగి వస్తూ హంద్రీనీవా బ్రిడ్జి వద్ద నీళ్లల్లో మోటార్ సైకిల్ తో పాటు పడవేశాడని, ఆ విషయం ఎవరికీ చెప్పకుండా దాచి ఉంచినాడని, మోటార్ సైకిల్ ను కూడా నీళ్లలో నుండి బయటకు తీసుకున్నాడు అని తెలిసి ధర్మ తేజ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని, ఆదివారం అతని అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగిందని సిఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## 130 వ మన్ కీ బాత్ కార్యక్రమం.

### జై శ్రీ రామ్ - జై బిజెపి - భారత్ మాతాకి జై.



బేతంచెర్ల జనవరి 25 ( నంది పత్రిక ). నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు, బిజె కెఎం జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు మోడీ జీ 130 వ మన్ కి బాత్ కార్యక్రమం, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు డి. శివరాం రెడ్డి మరియు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం బేతంచెర్ల పట్టణం లోగల జ్ఞానసరస్వతీ కాలేజ్ నందు నిర్వహించడం జరిగింది. మన మోడీజీ అద్భుత ప్రసంగం లో భాగంగా,ఆదివారం నాడు ఎన్నడూ లేని విధంగా,బేతంచెర్ల మండలంలో బీజేపీ కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది నందిపల్లె నారాయణ,బిజెకెఎం సెక్రటరీ డి. బాలరాజు, బిజెకెఎం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కె.ధర్మా రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా సెక్రటరీ కుమ్మరి అనిల్, వసంత్ కుమార్, సాయి, మధు, మండల సెక్రటరీ టైలర్ రాముడు కె.రామాంజి, టైలర్ బాలు, చంద్రయ్య ఆచారి, పద్మావతి, నాగార్జున, జ్ఞానేశ్వర్, హరి, ప్రసాద్, మధుతేజ, కోలుముల పల్లి ప్రసాద్, మధు పాల్గొన్నారు




## అతిరథ మహారథుల సమక్షంలో ముళ్ల రజాక్ ప్రమాణ స్వీకారం.

### జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముళ్ళ రజాక్ కు టిడిపి సముచిత స్థానం.

### భూమా నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి ముళ్ల రజాక్.



రుద్రవరం ప్రతినిధి జనవరి 25 (నంది పత్రిక): మండల పరిధిలోని చిలకలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి ప్రమాణ స్వీకారం అతిరథ మహారథుల సమక్షంలో జరిగింది. ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ భార్గవ్ రామ్ ,జగత్ విద్యాత రెడ్డి సారథ్యంలో ముల్లా రజాక్ కి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెలుగుదేశం పార్టీ తనకు పదవీ బాధ్యతలు అప్పగించిందని ముళ్ల రజాక్ తెలిపారు.తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రముఖుల హర్షధ్వానాలు ఆనందోత్సవాల మధ్య ముళ్ళ రజాక్ ప్రమాణస్వీకారం కార్యక్రమం అత్యంత వైభవంగా ఉత్సాహబరిత వాతావరణం జరిగింది.ఈ సందర్భంగా ముళ్ల రజాక్ మాట్లాడుతూ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తల అభివృద్ధి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ప్రసంగించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి,ఎన్ఎండి ఫరూక్ మరియు ఎంఎల్ఏ నంద్యాల జిల్లా ప్రముఖ పార్టీ నేత గౌరు చరితారెడ్డి ఎన్ఎండి ఫిరోజ్ ఇతర పార్టీ ప్రముఖులు మరియు రుద్రవరం మండలం చిలకలూరు గ్రామం నుండి ఈడిగ రాముడు ముల్లా అన్వర్ సిరివెళ్ల హుస్సేన్ భాష ముళ్ల ఇమామ్ హుస్సేన్ ముళ్ల వన్నూరు సాహెబ్ గోపాల్ లక్ష్మీకాంత్ మాచినేనిపల్లి శ్రీను మందలూరు భాస్కర్ రెడ్డి కొమ్మలపాటి రాజారావు అల్లాడి శేఖర్ ముళ్ళ వన్నూర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అటవీ వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



రుద్రవరం ప్రతినిధి జనవరి 25 (నంది పత్రిక): అటవీ వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని సెక్షన్ ఆఫీసర్ రాణమ్మ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూఅనురాగ్ మీనా డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు సబ్ డీఎఫ్ ఓ శ్రీనివాస రెడ్డి , రేంజ్ ఆఫీసర్ ఎస్ ముర్తుజావలీ వారి ఆదేశాల మేరకు మండలంలోని రెడ్డిపల్లి, ఆర్ నాగులవరం, రుద్రవరం, అప్పనపల్లి గ్రామాల్లో మంజు భార్గవి కళాజాత, ప్రతాప్, మ్యూజిక్ కళాకారుడు మరియు కార్తీక్ డప్పు కళాకారుడు నంద్యాల వారిచే మ్యాజిక్ షో ,జానపద గేయాల ద్వారా అటవీ సంరక్షణ , వన్యప్రాణుల సంరక్షణ, గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. అడవిలోనికి ప్లాస్టిక్ తీసుకువెళ్లకూడదని , చెట్లను నరక వద్దని, అడవికి నిప్పు పెట్టవద్దని, అడవిలో మంటలు చెలరేగినప్పుడు గ్రామ ప్రజలు మరియు భక్తులు అటవీ అధికారులకు సహకరించాలని, అటవీ అధికారులు మరియు గ్రామ ప్రజలు మరియు భక్తులు అందరూ అడవులను అభివృద్ధి చేయటానికి మరియు అడవిలో ప్లాస్టిక్ నిర్మూలనకు అడవిలో మంటలను ఆర్పడానికి,గ్రామాలలోనికి వన్యప్రాణులు వస్తే ఆ విషయం అటవీ అధికారులకు తెలియజేయాలని మరియు అటవీ అధికారులకు సహకరించాలని , పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ సురేంద్ర గౌడ్, నాగేష్, మేస్త్రి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి నగర్లో అంగరంగా వైభవంగా రధ సప్తమి వేడుకలు.





నంద్యాల సిటీ బ్యూరో జనవరి 25 ( నంది పత్రిక ) క్రాంతి నగర్ లో నీ శ్రీ కోదండ రామాలయం లో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళలు ఎక్కువగా సంఖ్యలో పాల్గొన్నారు. క్రాంతి నగర్ ప్రజలందరూ కూడా రథసప్తమి వేడుకల్లో పాల్గొని స్వామి వారి యొక్క సేవలో అందరూ కూడా భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది. ఈ క్షేత్ర ఆలయ కమిటీ సభ్యులు అందరూ కూడా ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరుపుకొనడం పట్ల వారి వారి అభిప్రాయాలను తెలియపరిచారు. ఇలాంటి కార్యక్రమాలు మాకు ఎంతగానో ఆనందాన్ని ఇస్తూ ఉన్నాయని ఆ భగవంతుని యొక్క ఆశీస్సులు అందరికీ మెండుగా ఉండాలని సుఖ సంతోషాలతో పశు పక్షులు అన్నీ కూడా ప్రకృతిలో ఆనందం జీవిస్తూ ప్రతి జీవి కి ఆ సూర్యభగవాని యొక్క ఆశీస్సులు ఉండాలని వారి సందేశంలో కొనియాడారు. ప్రకృతిని మనమందరం కాపాడుకుందాం ఆనందంగా జీవించడం నేర్చుకుందాం చక్కటి నినాదంతో వివరించడం జరిగినది. కార్యక్రమాలను మనం ప్రతి ఒక్కరం ముందుండి ఇలాంటి కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఆలయ సిబ్బంది మరియు ప్రముఖ పెద్దలు కొనియాడారు. క్షేత్రం నందు పూజా కార్యక్రమంలో శాస్త్రోత్తంగా వేద పండితులు చక్కగా నిర్వహించారు. తదుపరి తీర్థ ప్రసాదములు స్వామివారి యొక్క కటాక్షం అందరూ కూడా పొందాలని పూజారి అందర్నీ ఆశీర్వదించారు. తదుపరి ప్రసాద వితరణ చేపట్టారు.



## ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి.

### -ఎలక్షన్ ఆపరేటర్ ఈశ్వర్, బీఎల్డీ మణి

కొత్తపల్లి – నంది పత్రిక : 18 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు కలిగి ఉండాలని ఎలక్షన్ ఆపరేటర్ ఈశ్వర్, బీఎల్డీ మణి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంతో పాటు అన్ని సచివాలయాల్లో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటర్లకు ఓటుహక్కు ప్రాముఖ్యతను, అవశ్యకతను వివరించారు. ఓటు దినోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికేట్లు ఇచ్చారు. అదేవిధంగా మండల పరిధిలోని గోకవరంలో గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు సురేంద్రసింగ్, బిఎల్డీఓ మదీనా, భక్తకన్నప్ప గురుకుల ఆవాస ప్రముఖ్ రామకృష్ణ విద్యార్థులు, ప్రజలచే ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయిగచారు.



నంది

సోమవారం 26 - 01 -2026

# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య వైజ్ఞానిక సదస్సు



**సదస్సు ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాలకు చెందిన 14 మంది వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు వక్తలుగా ప్రసంగించారు.లి**

**వైద్యులు నిరంతరం తమ వైద్య పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి: డాక్టర్ రవి కృష్ణ**

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 25 ( నంది పత్రిక ) నంద్యాల ఐఎంఏ, నంద్యాల యూరాలజీ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ అకాడమిక్ విభాగం,మహిళా వైద్య విభాగం నిర్వహణలో ఆదివారం స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో వైద్య వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ శాఖకు చెందిన 14 మంది వివిధ స్పెషాలిటీ విభాగాలకు చెందిన వైద్యనిపుణులు మల్టీమీడియా ప్రెజెంటేషన్ ద్వారా ప్రసంగించి వైద్య రంగంలో వస్తున్న వినూత్న విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన, నంద్యాల యూరాలజీ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ భార్గవ్ రెడ్డి పర్యవేక్షణలో ,ఐఎంఏ నంద్యాల అకాడమిక్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత ల నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఒకే శాఖ కు చెందిన 14 మంది వైద్య నిపుణులు వక్తలుగా సదస్సు నిర్వహించడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం విశేషమని అన్నారు. వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకుంటూ నూతన ఆవిష్కరణలు, చికిత్సలు గురించి తెలుసుకోవాలని, తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. అందుకోసమే ఈ నిరంతర వైద్య విద్యా సదస్సులు వైద్యుల కోసం నిర్వహిస్తున్నామని అన్నారు.

ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులుగా వచ్చిన డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ మెడికల్ కౌన్సిల్ ఈ సదస్సుకు రెండు అకాడమిక్ క్రెడిట్ పాయింట్స్ కేటాయించారని, ప్రాక్టీస్ చేస్తున్న ప్రతి వైద్యుడు సంవత్సరానికి ఇటువంటి ఆరు పాయింట్లు కలిగి ఉండాలని, వారు తమ రిజిస్ట్రేషన్ ను రెన్యువల్ చేసుకునే సమయంలో ఈ పాయింట్లను పరిగణనలోనికి తీసుకుని మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయడం జరుగుతుందని అన్నారు. సదస్సులో వివిధ అంశాలపై డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, డాక్టర్ వరదరాజ్, డాక్టర్ హిందూమతి, డాక్టర్ కోటి శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ అరుణ కుమారి, డాక్టర్ రవీందర్, డాక్టర్ శ్రీ హర్ష, డాక్టర్ శివ, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ పవన్ ప్రసంగించారు. ఐఎంఏ నంద్యాల అకాడమిక్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత, కోఆర్డినేటర్ డాక్టర్ సుష్మ, కోశాధికారి డాక్టర్ శశికిరణ్ లు ఈ సదస్సు నిర్వహించారు. సదస్సుకు అధిక సంఖ్యలో నంద్యాల పరిసర ప్రాంతాల వైద్యులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ వసుధ, డాక్టర్ హరిత, నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శి డాక్టర్ శైలజ, గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద పాల్గొన్నారు.




# శ్రీ మఠంలో రథసప్తమి వేడుకలు



మంత్రాలయం , జనవరి 25, :- ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు అధ్వర్యంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రథసప్తమి ని పురస్కరించుకుని రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేసి , మంగళహారతి ఇచ్చారు. సంస్థాన పూజల్లో భాగంగా మూల రామదేవతలకు పీఠాధిపతులు ప్రత్యేక పూజలు చేసి , దూపదీపా నైవేద్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములను పంచముఖి ఆంజనేయస్వామి రాఘవేంద్రుని , మధ్వాచార్యులు, జయతీర్థుల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్ర పటాలను గజ వాహనంలో, చెక్క, వెండి, స్వర్ణ, నవరత్న స్వర్ణ రథాల్లో ఉంచి శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు పుష్పార్చనతో మంగళ హారతులు ఇచ్చిన అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారంలో, భక్త జన సందోహం మధ్య వైభవంగా పంచ రథోత్సవాలను వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలోమఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు , సహాయ మేనేజర్ ఐపి నరసింహ స్వామి , పీఆర్వో హోనళ్ళి వ్యాసరాజచార్ , ద్వారపాలక అనంతస్వామి , ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్డీ జయతీర్థాచార్ తదితర మఠం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అతిరథ మహారథుల సమక్షంలో కల్లూరి శకుంతలమ్మ ప్రమాణ స్వీకారం

**జిల్లా పార్లమెంట్ స్థాయి ఉపాధ్యాక్షురాలిగా శకుంతలమ్మ కు టిడిపి సముచిత స్థానం.**

**భూమా నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి కల్లూరి శకుంతలమ్మ.**



శిరివెళ్ల ( నంది పత్రిక) :- సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ టిడిపి నేత మాజీ సర్పంచ్ శేష ఓబులరెడ్డి సతీమణి కల్లూరి శకుంతలమ్మ ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి ప్రమాణ స్వీకారం అతిరథ మహారథుల సమక్షంలో జరిగింది. ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ గారు భార్గవ్ రామ్ గారు జగత్ విఖ్యాత రెడ్డి గారి సారథ్యంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలుగా తెలుగుదేశం పార్టీ తనకు పదవీ బాధ్యతలు అప్పగించిందని కల్లూరి శకుంతలమ్మ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రముఖుల హర్షధ్వానాలు ఆనందోత్సవాల మధ్య శకుంతలమ్మ ప్రమాణస్వీకారం కార్యక్రమం అత్యంత వైభవంగా ఉత్సాహభరిత వాతావరనంలో కొనసాగిందన్నారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి సారథ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తల అభివృద్ధి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి ఎన్ఎండి ఫరూక్ మరియు ఎంఎల్ఏ నంద్యాల జిల్లా ప్రముఖ పార్టీ నేత గౌరు చరితారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్ నీటి సంఘం చైర్మన్ సురా రామ, నీటి సంఘం వైస్ చైర్మన్ బూసి రెడ్డి టిడిపి ఎస్సీ నేత మెట్ల భాస్కర్, కేడం సుబ్బారావు ఇతర పార్టీ ప్రముఖులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సమాచారం గుట్టు.. రట్టు..!

**గోప్యత పాటించని అధికారులు**

**సమస్యల పరిష్కరబాధ్యత అధికారులదే**

**ఇలా చేయడం వల్ల ప్రజలలో అధికారులపై నమ్మకం పోతున్న వైనం**

పాములపాడు జనవరి 25 (నంది పత్రిక) –: ఇంటి ఇంట్లో ఉండవలసిన సమాచారాన్ని ఎదుటి వారికి చేరవేయడం వల్ల అది ఆ ఇంటికంతటికీ అనర్థదాయకం అన్నమాట. జీవితంలో ప్రతి ఒక్కరికి ఎంతో కొంత గోప్యత ఉండాలి. అది పాటించకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. దాన ధర్మాల విషయంలో కూడా కుడి చేతితో చేసిన దానం ఎడమ చేతికి తెలియనివ్వ కూడదనేవారు. మూడోకంటికి తెలియకుండా అని కూడా తరచు వాడేవారు. గోడకు చెవులుంటాయి కనుక కాస్త చూసుకుని మాట్లాడటం మంచిది అనేవారు. జీవితాన్ని కనీసం కొంతవరకైనా గోప్యంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకుందాం. పాములపాడు మండలం రుద్రవరం గ్రామానికి చెందిన వ్యక్తి సమస్యను పరిష్కారం చేయవలసిందిగా రెవిన్యూ వీఆర్వో అధికారికి సమస్యను వెల్లడించారు. ఆ సమస్యను పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారి ఎదుటివారికి సమాచారం చేరవేశారు.మీ పై పాలని వ్యక్తి కంప్లైంట్ చేశారంటూ పేరు ,వివరాలు ఫోటోలతో సహా ఎదుటి వారికి సమాచారం అందించారు. ఇలా చేయడం వల్ల గ్రామాలలో ఎక్కువగా అల్లర్లుసృష్టించి గొడవలు దారి తీసే అవకాశాలు ఉన్నాయి. ఏ సమస్యను అయినా సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ప్రయత్నాలు చేయాలి. అయితే ఇక్కడ రుద్రవరం గ్రామానికి చెందిన రెవెన్యూ విఆర్ఓ మక్బూల్ భాష కంప్లైంట్ దారుల వివరాలు ఇతరులకు బహిర్గతం చేశారు. సమస్యలకు వెల్లడించిన వారి సమాచారని గోప్యతా ఉల్లంఘనంగా పరిగణించబడుతుందనే విషయాని మరిచారు. కంప్లైంట్ ధరల వివరాలు ఇతరులకు బహిర్గతం చేస్తే ,చట్టపరమైన ప్రవాధాలుభారత సమాచార సాంకేతిక చట్టం (ఐటీ ఆక్ట్ ) సెక్షన్ 72 ప్రకారం, అధికాటిపై చట్టబద్ధంగా పొందిన గోప్య సమాచారాన్ని అనుమతి లేకుండా బహిర్గతం చేస్తే చట్టపరమైన చర్య ఉంటాయని విషయాన్ని పూర్తిగా మరిచారు పోయారు. ప్రభుత్వ ఉద్యోగులు నమ్మకంగా ఉంటూ సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు కొనసాగుతున్న తరుణంలో ఇలా ఓ రెవిన్యూ అధికారి పక్కవారికి సమాచారం అందించడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులపై నమ్మకాన్ని ప్రజల్లో పూర్తిగా కోల్పోయే అవకాశం ఉంది. ప్రజలు ఏదైనా సమస్యను పరిష్కారం కోసం అధికారి దగ్గరికి వెళ్ళితే సమస్యను పరిష్కరించే విధంగా అధికారి ప్రయత్నించాలి కానీ, ఇతర వ్యక్తులకు సమాచారం అందించాలనే ప్రయత్నాలు చేయడం ద్వారా ప్రజలకు అధికారులకు సమస్యలను వెల్లడించిన ఎదుటి వారికి సమాచారం చేరవేస్తారనే నమ్మకం అధికారులు కోల్పోతే సమస్యను అధికారులతో సమస్యలు చెప్పుకోవడానికి భయపడే రోజులు వస్తాయి.ఇలా చేయడం వల్ల రెవిన్యూ డిపార్ట్మెంట్ పై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోయే అవకాశం ఉంది ప్రజల నుంచి ఆరోపిస్తున్నారు.




# ఓటు హక్కు... వజ్రాయుధం:-తహసిల్దార్



పాములపాడు జనవరి 25 (నంది పత్రిక):- మండలంలోని, అన్ని అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దార్- జి.సుభద్రమ్మ, డిటి-పఠాన్ బాబు ల ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో కలిసి ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ జసుభద్రమ్మ, డిటి- పఠాన్ బాబు లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మరియు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఓటు ఎంతో అమూల్యమైనదని అన్నారు. అర్హత కలిగిన యువతీ యువకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాకుండా, గణతంత్రాన్ని బలోపేతం చేసే ఒక పవిత్రమైన పౌర బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. ప్రజలందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ డి.ఖాజాబీ, విఆర్వోలు శివన్న, మహబూబ్ సాహెబ్, కలిముల్లా, రాముడు, మక్బూల్ భాష, తదితర విఆర్వోలు, వీఆర్ఏలు, ఆయా గ్రామాల ఓటరు మహాశయులు పాల్గొనడం జరిగింది.

# గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతు రిహార్సల్స్ ను పరిశీలించిన... అడిషనల్ ఎస్పీలు.



కర్నూలు నంది పత్రిక...... జనవరి 26 న నిర్వహించనున్న గణ తంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు ఆదేశించారు. కర్నూలు ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా పరేడ్ రిహార్సల్స్ కు అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా ,కృష్ణ మోహన్ హాజరై, గౌరవ వందనం స్వీకరించారు. కవాతును పరిశీలించారుజాతీయ పతాకం ఆవిష్కరణ , అతిథుల గ్యాలరీలు, స్టాల్స్ ను అడిషనల్ ఎస్పీలు పరిశీలించారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరవుతున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని , వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీసు సిబ్బందికి పలు సూచలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, ఆర్ ఐలు , ఆర్ ఎస్సైలు , సివిల్ , ఎఆర్ , ఎన్ సిసి, స్కౌట్ విద్యార్దులు పాల్గొన్నారు.



# మైనారిటీ సెల్ అధ్యక్షుడి తండ్రి మృతికి నివాళి అర్పించిన మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి



బనగానపల్లె జనవరి 25(నందిపత్రిక) బనగానపల్లె పట్టణంలోని పెండేకంటి నగర్కు ఎదురుగా ఉన్న అర్బన్ బ్యాంక్ కాలనీలో నివాసముంటున్న నియోజకవర్గ టీడీపీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు రాయలసీమ సలాం తండ్రి శ్రీ కె ఏ రషీద్ (75) శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# శ్రీశైలం దేవస్థానంలో సూర్యారాధన

శ్రీశైలం జనవరి 25 (నంది పత్రిక) రథసప్తమి (మాఘ శుద్ధ సప్తమి) పర్వదినాన్ని పురస్కరించుకుని ( 25.01.2026) ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో సూర్యారాధన జరిపించబడింది. ఈ కార్యక్రమానికి ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు జరగకుండా ఉండాలనీ, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, అన్ని సామాజిక వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు లోక కల్యాణ సంకల్పాన్ని చెప్పడం జరిగింది. తరువాత కలశస్థాపన చేసి కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం వైదికాచార్యులు ఆయా బీజమంత్రాలతోనూ, ప్రత్యేక ముద్రలతోనూ సూర్యనమస్కారాలు చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సూర్యయంత్ర పూజ, వేదపారాయణలు,అరుణపారాయణ, జరిపించబడ్డాయి. అనంతరం సూర్యభగవానుడికి ఉత్తరపూజనము (షోడశోపచారపూజ), నివేదన, మంత్రపుష్పము జరిపించబడ్డాయి. కాగా మన పురాణాలలో ఈ సూర్యారాధన ఎంతో విశేషంగా చెప్పబడింది. సూర్యారాధన వల్ల అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని పురాణాలు చెబుతున్నాయి. ముఖ్యంగా రథసప్తమి రోజున సూర్యుని ఆరాధించడం ఎంతో ఫలదాయకం. మన్వంతర ప్రారంభంలో సూర్యభగవానుడు మాఘశుద్ధ సప్తమి రోజున మొట్టమొదటిసారిగా తన ప్రకాశాన్ని లోకాలకు అందించాడని చెబుతారు. అందుకే రథసప్తమి రోజును సూర్యజయంతిగా జరుపుకోవడం ఆచారంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు పాల్గొన్నారు.





# బండి ఆత్మకూరు మండలంలో ఓటర్ల జాతీయ దినోత్సవం




బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 25: 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కల్పించుకోవాలని అధికారులు సూచించారు. ఓటర్ల జాతీయ దినోత్సవం సందర్భంగా బండి ఆత్మకూరు మండలంలో ని గ్రామాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం బూత్ స్థాయి అధికారులు నిర్వహించారు. ర్యాలీలు నిర్వహించిన అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞలు చేయించారు. ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన అధ్యాయం లాంటిదని ఆ ఓటు యొక్క ప్రాధాన్యతను అందరూ తెలుసుకోవాలని అధికారులు అవగాహన కల్పించారు. దేశంలో 18 సంవత్సరాల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలను ఎన్నుకోవాలి అన్న కూల్చివేయాలన్నా ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. లింగాపురం గ్రామంలో బూతుల వద్ద బిఎల్ఓ రాములమ్మ ఖాజా తదితరులు ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.

# మూడో టీ20: టీమిండియా ముందు ఈజీ టార్గెట్

గౌహతి వేదికగా న్యూజిలాండ్తో జరుగుతున్న మూడో టీ20 మ్యాచ్లో భారత బౌలర్లు దుమ్మురేపారు. క్రమశిక్షణతో బౌలింగ్ చేసి కివీస్ బ్యాటర్లను కట్టడి చేశారు. దీంతో న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు మాత్రమే చేయగలిగింది. సిరీస్ కైవసం చేసుకునేందుకు టీమిండియా ముందు 154 పరుగుల సులువైన లక్ష్యం నిలిచింది.

## జిల్లాలో అత్యధిక ఓటర్ల నమోదుకు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ చేతుల మీదుగా అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 25 నంది పత్రిక** జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమానికి రాష్ట్ర చీఫ్ కె.విజయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిఇవో వివేక్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలో అత్యధిక ఓటర్ల నమోదుకు తీసుకున్న ఉత్తమ చర్యలను గుర్తిస్తూ ఎంపిక చేసిన "ఉత్తమ ఎన్నికల విధానాల అవార్డు – 2025" ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిఇవో వివేక్ యాదవ్, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ చేతులమీదుగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి అందుకున్నారు. మొత్తం 12 జిల్లాలను వివిధ అంశాలలో ఎంపిక చేయగా, అత్యధిక ఓటర్ల నమోదు విభాగంలో ఒక్క పశ్చిమగోదావరి జిల్లా ఎన్నికల అధికారిని మాత్రమే ఎంపిక చేయడం జరిగింది. ఈ రోజు సందర్భంగా జిల్లా కలెక్టర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది అభినందించిన వారిలో ఉన్నారు.

## జనవరి 26, 29 తేదీలలో జిల్లాలో నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్ కార్యక్రమాలు రద్దు..

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 25 నంది పత్రిక** ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే జనవరి 29న పెనుమంట్ర ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించేందుకు తలపెట్టిన ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని కూడా పరిపాలన కారణాలు దృష్ట్యా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఫిర్యాదులు అందజేయడానికి ఎవరు జిల్లా కలెక్టరేట్, డివిజన్, మండల కార్యాలయాలకు రావద్దని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి..

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





**భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 25, నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ లో జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి అయినవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఏర్పాట్లలో భాగంగా మూడు పెద్ద డయాస్ లు, రెండు చిన్న డయాస్ లు, ఒక గ్యాలరీ, స్టాల్స్, వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేడుకల నిర్వహణ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రోటోకాల్ ను అనుసరించి సీటింగు ఏర్పాట్లను, స్టేజీ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, తదితర పటిష్ఠ ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు. విద్యుత్తు సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా జనరేటరు కూడా ఏర్పాటు చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, ఓఆర్ యస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్ సేవలు సిద్దం చేయడం జరిగిందన్నారు. అధికారులందరూ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేలా సమన్వయంతో పని చేయాలని కోరారు. వేడుకలలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రేక్షకులు వీక్షించేలా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొననున్న దృష్ట్యా తగిన విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వేడుకలను ఎక్కువ మంది ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు కట్టు దిట్టంగా ఉండాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ను అలంకరించిన రంగు రంగుల విద్యుత్ బల్బులు కనువిందు చేస్తున్నాయి.



## శ్రీశైలం దేవస్థానంలో పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం జనవరి 25 (నంది పత్రిక)** లోకకల్యాణంకోసం దేవస్థానం రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## రోటరీ ఆరోగ్య వేదిక వద్ద వ్యాయామ శిక్షణ కేంద్రం ప్రారంభం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 25 నంది పత్రిక** ఆళ్లగడ్డ లోని రోటరీ ఆరోగ్య వేదిక వద్ద ఆదివారం సాయంత్రం సీపీ తిమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రీడాకారుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన వ్యాయామ పరికరాలను మాజీ కాటన్ బోర్డు డైరెక్టర్ , టీడీపీ సీనియర్ నాయకుడు సిపి శ్రీనివాసరెడ్డి, రోటరీ ఆరోగ్య వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ రామ గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. క్రీడాకారుల సౌకర్యార్థం వీటిని ఏర్పాటు చేశామన్నారు. క్రీడాకారులు వ్యాయామ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శిల్పా నేచర్ హోమ్స్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి.





**రానున్న మూడు సంవత్సరాల్లో సుమారు రూ 15 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి.**

**శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ...**

**ఏలూరు/ఆగిరిపల్లి చీఫ్ బ్యూరో: జనవరి :25 నంది పత్రిక** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథసప్తమి వేడుకలు రంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి రథ సప్తమి ఉత్సవాలకు ఆదివారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధి కి ఆలయ అధికారులు, వేద పండితులు, గ్రామస్తులు పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి కొలుసు పార్థసారథి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. అనంతరం చిన్నారులు నృత్య ప్రదర్శనలు, సాంస్కృతి కార్యక్రమాలను తిలకించి మంత్రి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారికి ప్రార్ధించానన్నారు. వచ్చేఏడాది స్వామిసన్నిధిని సుమారు రూ 15 కోట్లతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు, ఇప్పటికే సుమారు రూ 3.50 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం హిందూ సంప్రదాయాన్ని తుంగలో తొక్కి హిందువులను అవమానించారని తెలిపారు. నెయ్యికల్తీ, నెయ్యితయారు పరిశ్రమ డమ్మీని చూపించి నెయ్యి కల్తీ చేసి హిందువులు మనోభావాలను అవమానించిందిని అన్నారు. ప్రభుత్వాలు అన్ని మతాలను, కులాలను గౌరవించాలి కాని గత ప్రభుత్వం హిందూ సాంప్రదాయాన్ని అవమానించారన్నారు. రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి కోసం ఆగిరిపల్లి స్వామి వారిసన్నిధిని త్వరలో సుమారు. రూ 15 కోట్లతో టూరిజం గెస్ట్ రూమ్స్, కాటేజెస్, భక్తులకు విశ్రాంతి భవనాలు ఇలా పలు భవనాలు నిర్మించి సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, భక్తులు సౌకర్యార్థం భోజనశాలలు నిర్మిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటిగా ఆగిరిపల్లి స్వామివారి ఆలయాన్ని త్వరలో తీర్చిదిద్దుతామన్నారు. గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు, గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా రానున్న మూడు సంవత్సరాల్లో ప్రభుత్వ సాయం రూ 3.50లక్షలతో పక్కా ఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు. అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు.స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ అవకాశాలు ద్వారా మంచి పరిపాలన అందాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, వేదపండితులు, ఆలయ అర్చకులు, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. .

## బొమ్మవరం పంచాయతీ వైసీపీ అధ్యక్షులకు శుభాకాంక్షలు..

**బొమ్మవరం వైసీపీ ముఖ్య నాయకుల, కార్యకర్తల అభినందనలు..**



**అనంతసాగరం జనవరి 26నంది పత్రిక** : వైసీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలు సలహాల మేరకు వైసీపీ మండల నాయకులు ఉరిభిండి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొమ్మవరం పంచాయతీ వైసీపీ అధ్యక్షులుగా సన్నపురెడ్డి నరసింహారెడ్డి ఎన్నిక కాబడటం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మవరం పంచాయతీ వైసీపీ అధ్యక్షులుగా సన్నపురెడ్డి నరసింహారెడ్డి ఎన్నిక కాబడిన పంచాయతీ వైసీపీ అధ్యక్షులకు బొమ్మవరం వైసీపీ ముఖ్య నాయకులు , యువ నాయకులు, కార్యకర్తలు శుభాభినందనలు జెలియజేసారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వారిని ప్రోత్సహించే విషయంలో మహోన్నతమైన స్థాయి కలిగిన గొప్ప నాయకత్వపు లక్షణాలు గల వారని.. తండ్రి మరియు అన్న ఆశయాలను సంకల్పాలను ఆచరణలో పెట్టుటలో లీడర్ లక్షణాలు పుష్కలంగా కలిగివున్న నాయకులు గా మంచి పేరును పొందారని. బొమ్మవరం పంచాయతీ లో వైసీపీ పార్టీ భలోపేతానికి తామందరం కృషి చేసేందుకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని మరో మారు పంచాయతీ వైసీపీ అధ్యక్షులు మరియు పలు పదవులను అధిరోహించిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

## పరిపాలనా దక్షత కు దక్కిన గౌరవం ఉత్తమ పురస్కారం....

**తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ కు మండల ప్రజలు శుభాభినందనలు.....**

**మర్రిపాడు జనవరి 26నంది పత్రిక:** 77వ గణతంత్ర దినోత్సవం (2026) సందర్భంగా, విశిష్ట సేవలు అందించిన తహసిల్దార్లకు నేడు ఉత్తమ పురస్కారాలను ప్రభుత్వం ప్రకటించింది. విధి నిర్వహణలో అంకితభావం, పారదర్శకత, మరియు ప్రజలకు సేవలను సమర్థవంతంగా అందించినందుకు గాను గుర్తింపుగ మర్రిపాడు మండల మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్ కు విశిష్ట సేవ ఉత్తమ పురస్కారం ప్రకటించింది . రేపు జరగబోయే గణతంత్ర దినోత్సవం వేడుకలలో కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోను న్నారు. పరిపాలనా దక్షత, విపత్తుల నిర్వహణ, భూ పరిపాలన మరియు సామాజిక సంక్షేమ పథకాల అమలులో ప్రదర్శించిన ప్రతిభకు ఈ గుర్తింపు లభించిందని మండల ప్రజలు తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ కు శుభాభినందనలు తెలియజేస్తున్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనది.

**18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.**

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 25 నంది పత్రిక** 16 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం విష్ణు ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని, ఎన్నికల సమయంలో తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో అత్యధిక ఓటర్ల నమోదుకు తీసుకున్న చర్యలకు గాను జిల్లాకు ఉత్తమ ఎన్నికల విధానాల అవార్డు లభించిందని, నేడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతులమీదుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందుకోవడం జరిగిందని తెలిపారు. 1950 లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోందని అన్నారు. నేను ఒక్కడినే ఓటు వేయకపోతే ఏమవుతుంది అని కాకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బూత్ లెవెల్ స్థాయి అధికారుల నుండి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ స్థాయి వరకు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఏ విధంగా ఉంటుందో విద్యార్థులకు వివరించారు. మై ఇండియా మై ఓటు... నేను ఓటు వేస్తాను అనే మెసేజ్ ను విద్యార్థులు ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్సాప్ మధ్యమాల ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ,సంబంధిత సమాచారాన్ని విద్యార్థులు పుస్తకాల ద్వారా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. దీని ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్య తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్ ఓటర్లు, ప్రజలతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ ఓటర్లను, ట్రాన్స్ జెండర్స్ ఓటర్లను జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి దుస్సాలువ, మేమెంటో, పూలదండలతో ఘనంగా సత్కరించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ పాఠశాలల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా జిల్లాలో అధిక ఓటర్ల నమోదుకు ఉత్తమ సేవలు అందించిన ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, బిఎల్వోలు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్, ఎలక్షన్ టెక్నికల్ అసిస్టెంట్ లకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జాతీయ ఓటర్ల దినోత్సవం అవార్డులను అందజేశారు.జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల, చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.తొలుత విష్ణు ఇంజనీరింగ్ కళాశాల మెయిన్ గేట్ నుండి కళాశాల ఆడిటోరియం వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీకి జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, భీమవరం మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు, వివిధ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ట్రావెల్ బస్సు కు తృటిలో తప్పిన ప్రమాదం

**కటికవాని కుంటవద్ద లోయలోకి పడకుండా రోడ్డు దిగి ఆగిన బస్సు**

**స్వల్ప గాయాలతో బయటపడ్డ తెలంగాణ టూరిస్టులు**

**బనగానపల్లె జనవరి 25(నందిపత్రిక)** యాగంటి దేవస్థానం పైన ఉన్న కటికవానికుంట వద్ద ఆదివారం ట్రావెల్ బస్సు తృటిలో పెద్ద ప్రమాదం నుండి బయటపడింది. మద్దిలేటీ స్వామి ఆలయంనుండి యాగంటికి వస్తున్న ట్రావెల్ బస్సు కటికవాని కుంటవద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పి లోయలోకి పడిపోయే పెద్ద ప్రమాదం నుండి బయటపడింది. దిగుమారు రోడ్డు దిగుతుండగా బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో లోతట్టు ప్రాంతంలోకి దిగింది, బస్సులో ప్రయాణికులు 28 మంది ఉన్నారు, కొంతమందికి గాయాలు కాగా ప్రాణ నష్టం జరగలేదు, వీరందరూ తెలంగాణకు చెందినవారు.





# కాంగ్రెస్ నుండి భారీగా బిఆర్ఎస్‌లో చేరికలు.





## గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.

**కేసముద్రం, జనవరి 25(నంది పత్రిక):**అధికారం కోసం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ విమర్శించారు. ఆదివారం కేసముద్రం మున్సిపల్ పరిధి అమీనాపురం వార్డు నుంచి కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కు రాజీనామా చేసి మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేశారని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని, తెలంగాణ ప్రగతి కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని, తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని ధీమా వ్యక్తం చేస్తూ ప్రజలకు సమాధానం చెప్పుకోలేక కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మరక్షణలో పడ్డారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్‌లో సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన మోసపూరిత హామీల వల్ల గ్రామంలో, వార్డులో తిరగలేకపోతున్నామని, ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారని, అభివృద్ధి అంటే కేసీఆరేనని నమ్మి తిరిగి గులాబీ జెండా నీడకు వచ్చినట్లు బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు తెలిపారు. బిఆర్ఎస్ లో చేరిన అమీనాపురం మొట్ట మొదటి గ్రామ సర్పంచ్ కుక్కముడి సాయిలు, కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కొనకటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రవి, సీనియర్ నాయకులు కుక్కముడి యాకయ్య, కుక్కముడి సురేష్, పట్ల సుధాకర్, పట్ల మహేష్, తుమ్మలపల్లి వేణు, గొల్లపూడి వెంకన్న, కుక్కముడి బాబు, సామనపల్లి ప్రవీణ్, లింగాల కుమార్, శీలం సాయి, మహిళా నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వీరు నాయక్, మాజీ అధ్యక్షులు గుంజపొడుగు కొమ్మాలు, హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్, ధనసరి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్, పందుల సంజీవ, తార్ సింగ్, రేణిగుంట్ల సుధాకర్, నర్సింగం వెంకటేశ్వర్లు, పాయిరాల శరత్ యాదవ్, నజ్జు, రావుల వెంకన్న, భూమాటి పురుషోత్తం, రమేష్, వంగాల అశోక్, అజ్మీరా రాజు తదితరులు పాల్గొన్నారు.







## యాగంటి దేవస్థానానికి విరాళం

**బనగానపల్లె జనవరి 25నందిపత్రిక** కర్నూలు వాస్తవ్యులు శ్రీ పక్కిరిగారి రాజశేఖర రెడ్డి ఆదివారం యాగంటి దేవస్థానమునకు రూ.15116 లు విరాలాన్ని ఆలయ ఈఓ పాండురంగా రెడ్డి, చర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి కి అందజేశారు. అర్చకులు దాతకు ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేయడం జరిగినది.



## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన నేరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ బాలిక



**నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . (నంది పత్రిక ):**ఈనెల 25వ తేదీన నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఆవరణలోని శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో జరిగినటువంటి నంద్యాల జిల్లా స్థాయి చదరంగ పోటీలలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడాకారుని ఏ లక్ష్మి గీతిక పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాలో రెండవ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎండి నంద గుప్త ,రోహిత్ తెలిపారు.ఈ పోటీలు నంద్యాల డిస్టిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినవి త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని నేరవటి మేనేజ్మెంట్ ఏ లక్ష్మి గీతికను అభినందించారు.



## శ్రీ మల్లెంకొండ స్వామివారిని దర్శించిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఏ పి ఎల్ ఎల్ సి డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి



**గోపవరం, జనవరి 25 (నంది పత్రిక):** గోపవరం మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ మల్లెంకొండ స్వామివారిని బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి విజయమ్మ , స్టేట్ ఏ పి ఎల్ ఎల్ సి డైరెక్టర్ శ్రీ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నారాయణపురం రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలి.



**కేసముద్రం, జనవరి 25(నంది పత్రిక):**నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం తిరుగుతున్న భారీ టిప్పర్లతో గుంతలు పడ్డ నారాయణపురం రోడ్డుకు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయాలని నారాయణపురం గ్రామ సర్పంచ్ ధారావత్ యమున సుమన్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామస్థులతో కలిసి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సంబంధించిన అధికారులు గుంతలు పడ్డ ప్రాంతాలలో కంకర, డస్ట్ పోయడం జరిగిందని, అక్కడక్కడ ఇంకా గుంతలను పూడ్చలేదని, ప్రతిరోజు వాటర్ కొట్టకపోవడంతో వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతున్నాయి. అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊకంటి సారంగరెడ్డి, చెన్నూరి అమరేందర్ రెడ్డి, మణికంఠ సూర్యనారాయణ రెడ్డి, సొంటిరెడ్డి రంగారెడ్డి, మాలోతు శ్రీను, పూలమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తన గురువు రికార్డును కొద్దిలో మిస్సయిన అభిషేక్ శర్మ

టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కానీ, తన గురువు, ఆరాధ్య క్రికెటర్ యువరాజ్ సింగ్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును మాత్రం కేవలం రెండు బంతుల తేడాతో చేజార్చుకున్నాడు. అయినా తన విధ్వంసకర ఇన్నింగ్స్‌తో భారత జట్టుకు మరపురాని విజయాన్ని, సిరీస్‌ను అందించాడు. గువాహటి వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఈ అద్భుతం చోటుచేసుకుంది. ఈ మ్యాచ్‌లో అసలు హైలైట్ అభిషేక్ శర్మ బ్యాటింగ్. లక్ష్య ఛేదనకు దిగిన అతను ఆరంభం నుంచే కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కేవలం 14 బంతుల్లోనే 5 ఫోర్లు, 4 భారీ సిక్సర్ల సాయంతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఇది అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో భారత్ తరఫున రెండో వేగవంతమైన అర్ధశతకం. ఈ క్రమంలో తన మెంటార్ యువరాజ్ సింగ్ 2007లో ఇంగ్లాండ్‌పై నెలకొల్పిన 12 బంతుల ప్రపంచ రికార్డుకు అత్యంత చేరువగా వచ్చాడు. కేవలం రెండు బంతుల తేడాతో ఆ చారిత్రాత్మక ఘనతను అందుకోలేకపోయాడు. అయితే, రికార్డు చేజారినందుకు నిరాశపడకుండా అభిషేక్ తన జోరును కొనసాగించాడు. చివరి వరకు క్రీజులో నిలిచి 68 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతని మెరుపు ఇన్నింగ్స్ వల్లే భారత్ సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. తద్వారా సిరీస్‌ను కూడా చేజిక్కించుకుంది. ఈ ఇన్నింగ్స్‌తో టీ20 ఫార్మాట్‌లో ఓపెనర్‌గా తన స్థానాన్ని అభిషేక్ మరింత పదిలం చేసుకున్నాడు. ఆరంభంలోనే ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడి చేసి ఒత్తిడిని తగ్గించే అతని సామర్థ్యం, టీమిండియాకు ఓ బలమైన అస్త్రంగా మారింది. గురువు చూపిన బాటలో పయనిస్తూ, శిష్యుడు కూడా మ్యాచ్ విన్నర్‌గా మారుతున్నాడంటూ క్రీడా విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు.

## నెల్లూరు జిల్లా నాయకులకు,ప్రజానీకానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

### మూడవ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ అక్కలరెడ్డి నారాయణరెడ్డి



**నెల్లూరు జనవరి 26 నంది పత్రిక:** 77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా నెల్లూరు జిల్లా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు మరియు ప్రజానీకానికి నెల్లూరు సిటీ మూడోవ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి 1947 అగస్ట్ 15న స్వాతంత్ర్యం లభించిందని. ఈ క్రమంలో ఇండియాకు ఒక ప్రత్యేక రాజ్యాంగం ఉండాలని చాలా మంది పెద్దలు ఆలోచించారు. ఈ ఆలోచనలను ఆచరణ రూపంలోకి తీసుకురావడానికి ఆగస్టు చివర్లో డాక్టర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.. రాజ్యాంగ రచనకు ఈ కమిటీ ఎంతో కృషి చేసింది. ఈ కమిటీకి భారత రాజ్యాంగ రచనకు 2ఏళ్ల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఈ రాజ్యాంగానికి ఆమోదం తెలిపింది. అయితే రాజ్యాంగ సభ ఆమోదం పొందిన వెంటనే ఈ రాజ్యాంగం అమల్లోకి రాలేదని..కొన్ని సర్దుబాట్లు చేసుకొని రెండు నెలలకు అంటే జనవరి 26 న అమల్లోకి తీసుకొచ్చారు. 200 ఏళ్ల బ్రిటిష్ పాలకుల కబంద హస్తాల నుంచి భారతావని విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో జనవరి 26కు విశేష ప్రాముఖ్యత ఉంది. 1930 జనవరి 26న.. తొలిసారిగా పూర్ణ స్వరాజ్ (సంపూర్ణ స్వాతంత్ర్యం) నినాదాన్ని ఇచ్చింది కాంగ్రెస్. దేశ చరిత్రలో అదొక కీలక ఘట్టంగా భావిస్తూ ఉంటారు.. ఆ తర్వాత 20 ఏళ్లకు జనవరి 26 న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ తేదీని పురస్కరించుకుని ప్రతి ఏడాది రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని వారు అన్నారు

# కాంగ్రెస్ కౌన్సిలర్ టికెట్ కోసం అంగోత్ సరిత బాలనాయక్ విజ్ఞప్తి.

## 15వ వార్డు ఎస్టీ మహిళ స్థానం నుంచి పోటీకి అవకాశం ఇవ్వాలని నేతలకు అభ్యర్థన.



**కేసముద్రం, జనవరి 25(నంది పత్రిక):**కేసముద్రం మున్సిపాలిటీలో 15వ వార్డు ఎస్టీ మహిళ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ అంగోత్ సరిత బాలనాయక్ (బాల నాయక్) అగ్ర నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. కేసముద్రంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. గతంలో కేసముద్రం టౌన్ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో తన అత్తమామలు అంగోత్ హాసిలి, రాములు నాయక్ పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. ఆయన మరణానంతరం కుమారుడు అంగోత్ బాల చిన్న వయసు నుంచే పార్టీ కోసం కష్టపడుతూ వచ్చారని, ప్రస్తుతం ఆయన సతీమణిగా తాను ప్రజాసేవకు ముందుకొస్తున్నానని పేర్కొన్నారు. మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమ మురళీ నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు రావుల మురళి తదితర జిల్లా నేతలు తనకు అవకాశం కల్పించాలని కోరారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గ్రామాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, పేదల సంక్షేమం కోసం తనకు ఉన్న పరిచయాలను వినియోగిస్తానని హామీ ఇచ్చారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.

**గెలిస్తే చేసే అభివృద్ధి ప్రణాళికలు:** చంద్రమౌళి తోట, సంతోష్‌నగర్ కాలనీ, వ్యవసాయ మార్కెట్ రోడ్డు, గిర్నితండ, కట్టు కాలువ, సున్నం బట్టి బజార్, బీఎంపీఎస్ రోడ్డు, జమలాపురం నుంచి యుపిఎస్ స్కూల్ వరకు ఉన్న నివాస ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నిక తన పదవి కోసం కాదు. గ్రామాభివృద్ధి కోసం తనకు ఒక్క అవకాశం ఇవ్వండి” అంటూ అంగోత్ సరిత బాలనాయక్ ప్రజలను, పార్టీ నేతలను కోరుతున్నారు.

# రథ సప్తమి హిందూ పండుగలలో ఒకటి.

మంత్రాలయం జనవరి25 (నందిదినపత్రిక ప్రతినిధి) ఇది మాఘమాసం శుక్ల పక్ష సప్తమినాడు జరుపుకుంటారుఈరోజు సూర్యదేవుడు తన రథంపై ఏడు గుర్రాలతో ఉత్తరాయణ ప్రయాణం ప్రారంభిస్తారని నమ్మకం.

**పౌరాణిక ప్రాముఖ్యత** సూర్యుడి జన్మదినం : రథ సప్తమిని సూర్యుడి జన్మదినంగా పరిగణిస్తారు. ఈరోజు సూర్యదేవుడు కశ్యప మహర్షి మరియు అదితి దేవికి కుమారుడిగా పుట్టాడని పురాణాలు చెబుతున్నాయి. ఏడు గుర్రాల రహస్యం : సూర్యుడి రథానికి కట్టబడిన ఏడు గుర్రాలు సప్తరంగులను సూచిస్తాయి. వారాలలోని ఏడు రోజులు సప్త చ్ఛందస్సులు వేద ఛందస్సులు,సప్తస్వరాలు సా, రే, గ, మ, ప, ధ, నిమానవ శరీరంలోని ఏడు చక్రాలు. జ్ఞాన ప్రకాశం : సూర్యుడు జ్ఞాన, ఆరోగ్య శక్తికి ప్రతీక. రథ సప్తమి రోజు సూర్యోపాసన చేయడం వల్ల:మానసికస్పష్టతపెరుగుతుందిశారీరక ఆరోగ్యం మెరుగు పడుతుంది.జీవిత మార్గంలో దిశానిర్దేశం లభిస్తుంది

**కర్మసిద్ధాంతం:** సూర్యుడు గ్రహాలకు రాజు, కర్మసాక్షి. ఈ రోజు సూర్యుని ఆరాధించడం వల్ల పాపాలుతొలగిపోతాయి, పుణ్యం చేకూరుతుంది. **ఆచార విధానాలు ప్రాతః** కాల స్నానం : తెల్లవారుజామున నదీ స్నానం లేదా ఇంటిలోనే నీటిలో ఏకాదశ పత్రాలు అంటే పదకొండు ఆకులు వేసుకుని స్నానం చేస్తారు. ఇది శరీర శుద్ధి, మనశ్శుద్ధికి సంకేతం. సూర్యనారాయణ పూజ: అరుణోదయ సమయంలో సూర్యుడికి అర్ఘ్యం ఇవ్వడం లాల్ కితాబ్ , ఎరుపు పుస్తకం పారాయణంఆదిత్య హృదయ స్తోత్రం పఠనం,గాయత్రీ మంత్రం జపం దాన ధర్మాలు : ఈ రోజు ఎరుపు వస్త్రాలు, ఎరుపు పువ్వులు,గోధుమలు, బెల్లం, రాగి పాత్రలు దానం చేయడం మహా పుణ్యం. ఆరటి పూజ : కొన్ని ప్రాంతాల్లో రంగోలీలో రథం గీయడం, దానిలో సూర్యుడి విగ్రహం ఉంచి పూజించడం జరుగుతుంది. ఉపవాసం : అనేక భక్తులు ఈరోజు ఉపవాసం ఉంటారు లేదా ఫలాహారం మాత్రమే తీసుకుంటారు. శాస్త్రీయ దృష్టికోణం రథసప్తమి సాధారణంగా జనవరి చివరి లేదా ఫిబ్రవరి ప్రారంభంలో వస్తుంది. ఈసమయంలో శీతాకాలం తగ్గి వసంత ఋతువు ప్రారంభమౌతుంది



**సూర్య కిరణాలు మరింత శక్తివంతంగా మారడం** వ్యవసాయ కార్యక్రమాలకు అనుకూల సమయం రథ సప్తమి తెలిపే తాత్వికమైన సందేశం స్థిరత్వం: సూర్యుడు ప్రతిరోజు తప్పకుండా ఉదయిస్తాడు మనజీవితంలో క్రమశిక్షణ అవసరం

**ప్రకాశం:** చీకటిని తొలగించి వెలుగునిచ్చే సూర్యుడిలా జ్ఞానాన్ని వ్యాప్తి చేయాలి **నిస్వార్థత:** సూర్యుడు అందరికీ సమానంగా వెలుగునిస్తాడు, మనం కూడా అందరితో సమదృష్టి కలిగి ఉండాలి ఆయుర్వేదం ప్రకారం రథ సప్తమిరోజు ప్రాతఃకాల సూర్య కిరణాలు క్రింది లాభాలను కలిగిస్తాయి. విటమిన్ డి సంశ్లేషణకు అనుకూలం చర్మరోగాలను నయంచేస్తాయి కళ్ళ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి.రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. రథసప్తమి కేవలం ఒకపండుగ మాత్రమే కాదు ఇది ప్రకృతికి, శక్తికి, జీవితానికి కృతజ్ఞతలు తెలిపే దివసం. సూర్యుడిలా జీవితంలో నిత్యం ప్రకాశవంతంగా, ఉత్సాహంగా ఉండాలన్న సందేశాన్ని ఈ పండుగ మనకు అందిస్తుంది.

## తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా జనార్దన్ రెడ్డి బాధ్యతలు



మహానంది, జనవరి 25 (నంది పత్రిక ):- నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా మహానంది మండలం,తమడపల్లి గ్రామానికి చెందిన శ్యామలా జనార్దన్ రెడ్డి ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి,ఎన్ ఎండి ఫరూక్ ,శ్రీశైల నియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిల ఆద్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా మహానంది మండలం ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.



# నేతాజీ కన్నీటి తీర్థ యాత్ర

## కాలపానీ గోడల వెనుక దాగి ఉన్న వీరగాథ!



మంత్రాలయం జనవరి25 (నందిదినపత్రిక ప్రతినిధి) త్రివర్ణ పతాకం ఎగురవేశాక నేతాజీ నేరుగా ఆనరక కూపానికే ఎందుకు వెళ్లారు? కాలపానీలో ఆయన చేసిన నిశ్శబ్ద తీర్థయాత్ర! జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని మనం జరుపుకుంటున్న వేళ, ఆయన భయంకరమైన కాల పానీని సందర్శించిన ఆ రోజును ఒకసారి గుర్తు చేసుకుందాం. 1943 డిసెంబర్ 30న పోర్ట్ బ్లెయిర్‌లో నేతాజీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత, ఉత్సాహంగా ఉన్న జనసమూహం నుండి కొంచెం దూరంగా జరిగి, అండమాన్ నికోబార్ దీవుల్లోనిసెల్యులార్ జైలు వైపు అడుగులు వేశారు. 'కాలపానీ శిక్ష' అనగానే భారతీయుల్లో ఒకరకమైన భయం, వేదన కలిగేది. నేతాజీ దీనిని 'ఇండియన్ బాస్టిల్'+అని పిలిచేవారు. అదితరతరాల స్వాతంత్ర్య సమరయోధుల ఒంటరితనాన్ని, చిత్ర హింసలను మౌనంగా భరించిన ఒక నరకకూపం.

**అసలు ఏమిటీ కాలపానీ?** నేతాజీ అడుగుపెట్టిన ఆకాల పానీ జైలు, బ్రిటిష్ వారి క్రూరత్వానికి అత్యంత భయంకరమైన చిహ్నం. మనిషి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా దీనిని నిర్మించారు. ప్రతి ఖైదీ పూర్తి ఒంటరిగా ఉండేలా రూపొందించారు కాబట్టే దీనికి సెల్యులార్ జైలు అనే పేరు వచ్చింది. దీనిలోని ఏడు విభాగాలుఎంత చాకచక్యంగా నిర్మించారంటే, ఒక సెల్ ముందు భాగం మరో సెల్ వెనుక వైపుకు ఉంటుంది. దీనివల్ల ఏఇద్దరు ఖైదీలు ఒకరినొకరు చూసుకోవడం కానీ, మాట్లాడుకోవడం కానీ సాధ్యం కాదు. ఖైదీలను మరింత వేధించడానికి, జైలర్లు సెల్ తాళం వేసిన తర్వాత తాళం చెవిని సెల్ లోపలికి విసిరేవారు. కానీ ఆ తాళం లోపలి నుండి చెయ్యి అందనంత దూరంలోఉండేది. ఇటు ఆగదులు ఎంత ఇరుగ్గా ఉండేవంటే.. ఖైదీ కనీసం సరిగ్గా కాళ్లుచాచు కోవడానికి కూడా వీలుండేది కాదు. కిటికీలు చాలా ఎత్తులో ఉండటం వల్ల గాలి, వెలుతురు రావడం అసాధ్యం. అటువంటి చీకటి గదుల్లో ఖైదీలు కొరడా దెబ్బలు, ఆకలి మరియు ఏకాంతవాసాన్ని అనుభవించే వారు. కనీస పారిశుధ్యం లేకుండా కేవలం హింసించ డానికే ఈజైలును బ్రిటిష్ వారు రూపొందించారు. కాల పానీ అంటే కేవలం ఒక జైలు మాత్రమే కాదు. భారత వీర విప్లవకారుల అస్తిత్వాన్ని, గౌరవాన్ని మరియు ఆశలను తుడిచిపెట్టేందుకు బ్రిటీష్ వారు చేసిన ఒక విఫల యత్నం. కాల పానీ గోడల వెనుక. అమరవీరుల ఆత్మ ఘోషతో నేతాజీ మౌన సంభాషణ! చీకటి నిండిన ఆకారిడార్లలోనడుస్తున్న అప్పుడు, నేతాజీకి కేవలం గోడలు, ఇనుప కడ్డీలు మాత్రమే కనిపించలేదు. ఆగదుల్లో బంధీలుగా ఉన్న మహనీయుల ఆత్మల స్పందన వినిపించింది. 1911 నుండి 1921 వరకు రెండు జీవితకాల శిక్షలను అనుభవిస్తూ, భారత పునర్వైభవం కోసం నిరంతరం ధ్యానించిన వీరసావర్కర్ ఆయనకు తలపుల్లో మెదిలే ఉంటారు.లాహోర్ కుట్ర కేసులో 1929లో ఇక్కడికి బహిష్కరించబడిన బతుకేశ్వర్ దత్ నినాదాలు నేతాజీకి వినిపించే ఉంటాయి.అలీపూర్ బాంబు కేసులో 12 ఏళ్లశిక్ష అనుభవిస్తూ, దొంగ చాటుగా కొవ్వొత్తి వెలుగులో చిత్రపటాలు గీస్తున్న బారింద్ర కుమార్ ఘోష్ ఆయన కళ్ల ముందు కదలాడి ఉంటారు. ముజఫర్‌పూర్ బాంబు కేసు తర్వాత తప్పించుకునే క్రమంలో పట్టుబడి, కాలపానీ జైలు చీకటి గదుల్లో చిత్ర హింసలకు గురైన ఉల్లాస్కర్ దత్.. గోడల మీద రాళ్లను రక్కుతూ తన నిరసనను తెలిపిన తీరు నేతాజీని కలచివేసి ఉంటుంది. అలాగే, పారిస్‌లో బాంబుల తయారీలో శిక్షణ పొంది, అలీపూర్ కుట్ర కేసులో జీవితకాల శిక్షను అనుభవిస్తున్న హేమచంద్ర కనుంగోవంటి మేధావులు ఈనరకకూపంలో మగ్గి పోవడం చూసి ఆయన హృదయం ద్రవించిఉంటుంది. ఏకాంతవాసం అనే భయంకర మైన శిక్షలో ఉన్నప్పటికీ, తన మనోబలాన్ని కోల్పోకుండా ఉండేందుకు.. ధర్మ శ్లోకాలను ఆచీకటి గదుల గోడల మీద చెక్కిన ఉపేంద్రనాథ్ బెనర్జీ గుర్తుకొచ్చి ఉంటారు. భాయ్ పరమానంద్, దివాన్ సింగ్ ధిల్లాన్ లాంటి వీరుల శరీరంపై బ్రిటీష్ వారికొరడాలు విరుచుకుపడుతున్నా, ఆనొప్పిని ఏమాత్రం లెక్క చేయకుండా పంజాబీ వీర గీతాలను ఆలపించారు. రక్తం ఓడుతున్నా వారు పాడిన ఆ గీతాల ధైర్యం, ఆ కారిడార్లలో నేతాజీకి వినిపించి ఉంటుంది. ఆ వీరుల అజేయమైన సంకల్పమే నేతాజీని దేశ విముక్తి కోసం అంత పెద్ద పోరాటానికి సిద్ధం చేసి ఉంటుంది. 1930లలో నిరాహార దీక్షలు, నిరసనలు చేపట్టిన యోగేంద్ర శుక్లా దృశ్యాలు కూడా కాలపానీ గోడలపై ముద్రించబడి ఉన్నాయి.

అక్కడ పర్యటించిన నేతాజీకి, ఆవీరుల అచంచలమైన స్ఫూర్తి తనను ముందుకు నడిపిస్తున్నట్లు అనిపించి ఉంటుంది. తాను ఎగురవేసిన త్రివర్ణ పతాకం కేవలం ఒక ముగింపు మాత్రమే కాదని, అది ఒక కర్తవ్య బోధ అని నేతాజీకి తెలుసు. సావర్కర్, దత్, ఘోష్, శుక్లా వంటి లెక్కలేనంత మంది త్యాగాలకు అర్థం చేకూరాలి అంటే, వారి అసంపూర్ణ పోరాటాన్ని కొనసాగించి స్వతంత్ర భారతాన్ని సాధించడమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా రథసప్తమి వేడుకలు

### రథాన్ని బయటికి లాగిన భక్తులు



మహానంది జనవరి 25 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి.ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి అధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర్ శర్మ,హనుమంతు శర్మ,ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ, ముఖ్య అర్చకులు రాఘవశర్మ,రఘు శర్మ, ధర్మతేజలు,అర్చక బృందం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. త్రిచ పూజ,సూర్య యంత్ర ఆరాధన, మహా సౌర సూర్య నమస్కారాలు, కలశ పూజ, సూర్యఅర్ఘ్యం, రథ ఆవాహనం, సనాతన సంప్రదాయ సూర్య ప్రసాదం సమర్పణ వంటి కార్యక్రమాలను జరిపారు.రథ మండపంలో నుంచి రథాన్ని బయటకు లాగి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధం చేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ రథసప్తమి ఆదివారం రావడం ఎంతో ప్రత్యేకమన్నారు. ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడికి ఆదివారం ఎంతో ప్రీతికరమని అలాంటి రోజున రథసప్తమి కలిసి రావడం శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ నీలకంఠ రాజు,ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




# సరస్వతి దేవాలయం ఉండడం అదృష్టం



## - రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వెంకట బసవరావు

కొత్తపల్లి - నంది పత్రిక : మన రాష్ట్రంలోనే ఏకైక సరస్వతీ దేవి ఆలయం కొత్తపల్లి మండలంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వెంకట బసవరావు అన్నారు. ఆదివారం మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలనుభారతి క్షేత్రం. సంగమేశ్వరం క్షేత్రాలను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పురోహితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలాగే చరిత్ర గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సప్త నదుల సంగమ తీరంలో వెలసిన ఎగువన ఉన్న ఉమమహేశ్వరాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎంతో ప్రశస్తమైన, ప్రాచీన చరిత్ర గల ఆలయాలు ఉండడం విశేషమన్నారు. సరస్వతి దేవి ఆలయం నల్లమల్ల అడవుల్లో పచ్చని ప్రకృతి మధ్య ఉండడం కొలనుభారతి దేవి క్షేత్రంలో సరస్వతి అమ్మవారిని దర్శించుకొని పలు విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న సప్త శివాలయాలను, చారుఘోషిణి నదిని, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆయన పురోహితులను ఆలయ ఆధ్యాత్మీకత ఉట్టిపడేలా ఉందన్నారు. తమ చిన్నారులకు సరస్వతి దేవి సన్నిధిలో అక్షరాభ్యాసాలు చేయించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సప్త నదుల సంగమ క్షేత్రం కూడా ఒకవైపు పచ్చని ప్రకృతి మరోవైపు కృష్ణమ్మ పరవల్లతో పర్యాటక ప్రదేశంగా కనిపిస్తుందన్నారు. ప్రాచీన సంగమేశ్వరాలయం 8 నెలలు నీటిలో 4 నెలలు భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రపంచంలోనే ఎక్కడలేదన్నారు. ఈయన వెంట ఆత్మకూర్ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పద్మావతి బాయ్. అధ్యాపకులు విద్యాసాగర్, శివరామిరెడ్డి, శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి ఉన్నారు.




## ఓం నమోభగవతే శ్రీరమణాయ



మంత్రాలయం జనవరి 25 (నందిదినపత్రిక ప్రతినిధి) మహర్షికి, ఒక భక్తునికి జరిగిన సంభాషణ... ఒకఉడుత మహర్షి దగ్గరకు రాగా మహర్షి ఎప్పటిలాగే దానికి జీడిపప్పు తినిపిస్తూ ఒక భక్తునితో జీడిపప్పులు నాస్నేహితులైన మూగజీవుల కోసం పంపారు కొందరు భక్తులు అన్నారు మహర్షి. అందుకు ఒక భక్తుడు ఉడుతలు మూగజీవాలని మేము అంటే మహర్షి ఒప్పుకోరేమో? అని అన్నాడు. మహర్షి అవినాతో మాట్లాడుతాయి. నేను కునుకు(నిద్ర) తీస్తున్నప్పుడు అవి వచ్చి మునివేళ్ళు మెత్తగా కొరికి, తాము వచ్చామన్న సంగతిని తెలుపుతాయి. అంతే కాకుండా వాటికి వాటి సొంత భాష ఒకటి ఉంటుంది. పైగా ఈ ఉడుతలలో ఉన్న గొప్ప విషయం ఏమిటంటే వాటి ముందు ఎంత ఆహారాన్ని ఉంచినా తమకు ఎంత కావాలో అంతే తిని వెళ్ళి పోతాయి. కానీ ఎలుకలు అలా కాదు. దానికి కనబడిన దంతా ఎత్తుకుని పోయి కలుగుల్లో దాచి పెట్టు కుంటాయి. భక్తుడు బహుశా ఎలుక కన్న ఉడుతకు కొంచెం తెలివి తక్కువేమో! అది రేపటికి ఏమీ దాచుకోక, ఇప్పటి కథ మాత్రం చూసు కుంటుంది. భవిష్యత్తును గురించి ఏవిధమైన తలపూ ఉండదు. మహర్షి అవును అవును. రేపటికంటూ పథకాలు వేస్తూ, ఇలా హేయంగా జీవించటమే మనం తెలివి అనుకుంటూ ఉన్నాం. ప్రపంచంలో పథకాలు వేయకుండా, పేర్చి పెట్టుకోకుండా ఎన్ని పశువులు,పక్షులు వుండటం లేదు. అవన్నీ జీవించటంలేదా ఏమి?

నంది పత్రిక
సోమవారం 26 - 01 -2026

# ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుడి బాధ్యత

## జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్

**నంద్యాల బ్యూరో, జనవరి 25(నంది పత్రిక):-** ఓటర్లుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, బనగానపల్లె/డోన్ ఆర్డీఓ నరసింహులు, ఎస్‌డీసీ కొండయ్య, రాంభూపాల్ రెడ్డి, నిత్యానంద రాజు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్నతో పాటు విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు గుర్తింపు కార్డు లేని అర్హులైన వారిని గుర్తించి, వారికి తప్పనిసరిగా ఓటరు గుర్తింపు కార్డులు అందజేయాలని ఎన్నికల విభాగ అధికారులకు సూచించారు. ఓటు వేయకుంటే ఏమవుతుందనే నిర్లక్ష్య భావనను విడనాడి, ప్రతి ఓటరు ఓటింగ్‌లో పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా సహకరించాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నివసించే ఓటర్లు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. యువ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం జీవితంలో మరపురాని అనుభూతి అని పేర్కొన్నారు. తాను 22 సంవత్సరాల వయస్సులో హైదరాబాద్‌లో సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో ఉపాధ్యాయుల అనుమతితో విశాఖపట్నం గాజువాక నియోజకవర్గంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న అనుభవాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగిందని, ఆ ప్రతిజ్ఞకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితాలే పునాదిలాంటివని భారత ఎన్నికల ప్రధానాధికారి చెప్పిన మాటలను జాయింట్ కలెక్టర్ గుర్తు చేశారు. అదేవిధంగా, ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేసినందుకు జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారు విజయవాడలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం గర్వకారణమని తెలిపారు. అనంతరం వయోవృద్ధ ఓటర్లు, విభిన్న ప్రతిభావంతుల ఓటర్లు, ట్రాన్స్‌జెండర్ ఓటర్లను దుశాలువలు, సర్టిఫికెట్లతో సత్కరించారు. యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులను అందజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస, వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున ఈఆర్‌ఓలు జాయింట్ కలెక్టర్‌ను దుశాలువతో సత్కరించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని సమర్థవంతంగా అమలు చేసిన ఈఆర్‌ఓలు, ఎఈఆర్‌ఓలు, బూత్ స్థాయి అధికారులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను జాయింట్ కలెక్టర్ అందజేశారు.




## రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 1 నుండి రిజిస్టర్ ఆఫీస్ మార్కెట్ విలువలు పెంపు

**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 25, నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి 2026 ఫిబ్రవరి 1వ తేదీ నుండి మార్కెట్ విలువలు పెంపులో భాగంగా జిల్లాలోని 15 సబ్ రిజిస్టర్ కార్యాలయాల మున్సిపల్ పరిధిలో తాడేపల్లిగూడెం 0% ూా 15%, భీమవరం 0% ూా 15%. పాలకొల్లు 0% ూా 10%, నర్సాపురం 0% ూా 10%, తణుకు 0% ూా 10%, ఆకివీడు 0% ూా 15%, గునుపూడి 0% ూా 12%, సజ్జాపురం 0% ూా 25% మరియు గ్రామీణ పరిధిలో గల కార్యాలయలు ఆచంట 0% ూా 16%. అత్తిలి 0% ూా 15%. మొగల్తూరు 0% ూా 15%. పెనుగొండ 0% ూా 20%, పెంటపాడు 0% ూా 15%, ఉండి 0% ూా 10%, వీరవాసరం 0% ూా 20% మేరకు పెంపుదల చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రర్ కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుండి ఏదైనా అభ్యంతరాలు స్వీకరిచుటకు తీవస్త్రఅర్‌తీఞ్అశీఅ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు మరియు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయముల నోటీసు బోర్డుల నందు ప్రదర్శించడం జరిగినదని తెలిపారు. కావున, ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల ఈనెల జనవరి 29వ తేదీలోపుగా లోపుగా సంబందిత సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో తెలియజేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**అమరాపురం నంది పత్రిక న్యూస్ జనవరి 25:** మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ మరియు రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ విన్సెంట్ పాలు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏటా జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఎక్కువ మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే స్థాపించబడిందని మరియు మొట్టమొదటిసారిగా జనవరి 25 2011 న జరుపుకొందని అప్పటినుండి నేటికి 14వ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. అనంతరం ప్రతిజ్ఞ ఈ విధంగా భారత పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై స్థిరమైన విశ్వాసం కలిగి, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను మరియు స్వేచ్ఛా, న్యాయమైన మరియు శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టుకుంటామని మరియు మరియు ప్రతి ఎన్నికలలో నిర్భయంగా మరియు మతం, జాతి, కులం, కమ్యూనిటీ, భాష లేదా ఏదైనా ప్రేరేపణల ప్రభావానికి లోనుకాకుండా ఓటు వేయండి " అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సత్యరత, బాబా ఫక్రుద్దీన్, శివన్న, వెటర్నరీ అసిస్టెంట్ రవి కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లి రైతుల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

### రికార్డు ధర పొందిన వెల్దండ రైతులకు సన్మానం



**వెల్దండ జనవరి 25 ప్రతినిధి రామానుజన్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్లో అమ్మకానికి వచ్చిన వేరుశనగకు వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువ చెల్లించడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరుస్తోంది. మార్కెట్లో వేరుశనగ ధర మరోసారి రికార్డులకెక్కింది. ఆదివారం కనీస ధర క్వింటాల్ రూ.10 వేల 950 ఉండగా.. వేలంలో రూ. 12 వేల 9 రూపాయల ధర పలికింది. మార్కెట్ యార్డు కు వేరుశనగ మొత్తం: 487 .9 క్వింటాళ్లు, 71 మంది రైతులు వచ్చినట్లు వారు తెలిపారు. పల్లికి అధిక ధర వచ్చినందున రైతులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం.. రికార్డు ధర పొందిన వెల్దండ మండల కేంద్రానికి చెందిన రైతులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనిలా సంజీవ్ కుమార్ యాదవ్ శాలువాలతో సన్మానించారు.

## విద్యార్థులకు ఉప్పల ట్రస్ట్ క్రీడా దుస్తుల పంపిణీ



**తలకొండపల్లి జనవరి 25, ప్రతినిధి/రామానుజన్,** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో సమకూర్చిన క్రీడా దుస్తులను గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం, ఆమనగల్ ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు గుద్దేటి విష్ణు మాట్లాడుతూ.. ఉప్పల ట్రస్ట్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, నిరుపేద విద్యార్థులకు సహకారం అందజేస్తామని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు గుద్దేటి విష్ణు (బొల్లంపల్లి విష్ణు), దుగ్గపురం శివుడు, కాలూరి మల్లయ్య, గుమ్మకొండ మల్లారెడ్డి, కోడిగంటి వెంకటయ్య, కడారి యాదయ్య, దేశం నరేష్ రెడ్డి, కర్ణాకర్, కడిగే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా కలెక్టర్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు

### జాతీయ ఓటర్ల దినోత్సవంలో ప్రశంసలు

### నగదు పురస్కారం ప్రదానం



**నంద్యాల బ్యూరో, జనవరి 25(నంది పత్రిక):-** విజయవాడలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, సమగ్ర ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అధికారిగా విశేష సేవలు అందించినందుకు గాను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. నంద్యాల జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ గారు చూపిన కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆమె సేవలను ప్రశంసిస్తూ ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ గారు మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గారు కలెక్టర్ గారికి ప్రశంసాపత్రం, మెమెంటోతో పాటు రూ.20,000 నగదు పురస్కారాన్ని అందజేశారు. ఎన్నికల నిర్వహణలో నవీన విధానాలు, ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు, ఓటరు అవగాహన చర్యలు సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా నంద్యాల జిల్లా రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలిచిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ రాష్ట్రస్థాయి గుర్తింపు నంద్యాల జిల్లా పరిపాలనకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేసే దిశగా కృషి కొనసాగుతుందని కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు



**వెల్దండ జనవరి 25 ప్రతినిధి/ రామాంజనేయులు:** ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని వెల్దండ ఉప తహసీల్దార్ మహమ్మద్ అలీ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, సరైన ప్రజాప్రతినిధిని ఎన్నుకుంటే మనకు ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, జూనియర్ అసిస్టెంట్లు మహేష్, రమేష్, సిద్దయ్య, జీపిఓలు శోభ, ముత్తమ్మ, శ్రీలత, శ్రీను, సర్పంచ్ గన్యా నాయక్, కృష్ణ శర్మ, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం.. ఎమ్మెల్యే కసిరెడ్డి

### యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో దిశానిర్దేశం



**ఆమనగల్. జనవరి 25 ప్రతినిధి రామానుజన్** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆమనగల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ తాలూకా సమావేశంలో ముఖ్య అతిథితులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివకుమార్ రెడ్డిలు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని వివిధ మండలాల అధ్యక్షులకు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వెల్దండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికల్లో నైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ప్రజలు పట్టం కొడతారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సంక్షేమ పథకాలు, గృహజ్యోతి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహాలక్ష్మి వంటి సంక్షేమ పథకాలతో, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మరియు ఇంచార్జీలు, కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల అధ్యక్షులు, వెల్దండ మండల యూత్ అధ్యక్షులు మట్ట భరత్, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ సన్మానించిన.. రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి

**వెల్దండ జనవరి 25 ప్రతినిధి రామానుజన్ :** తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి , పోతేపల్లి గ్రామ సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ ఆదివారం కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బారాస అభ్యర్థులు సత్తా చాటుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోతేపల్లి గ్రామ స్థానిక ఎన్నికల్లో బారాస బలపరిచిన సర్పంచ్ మరియు పదిమంది వార్డు సభ్యులు గెలిచి ఫ్రెండ్షిప్ చేశారని, అదేవిధంగానూ.. జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కల్వకుర్తిలోని 22 వార్డులకు 22 వార్డులు గెలిచి కల్వకుర్తిలో క్లిన్ స్వప్ చేస్తారని ఆయన ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అనకాపల్లిలో 'సిరివెన్నెల' విగ్రహావిష్కరణ... హాజరైన త్రివిక్రమ్

తెలుగు సినీ సాహిత్యానికి వన్నె తెచ్చిన ప్రముఖ గీత రచయిత, పద్మశ్రీ పురస్కార గ్రహీత సిరివెన్నెల సీతారామశాస్త్రి కాంస్య విగ్రహాన్ని ఆయన స్వస్థలమైన అనకాపల్లిలో ఘనంగా ఆవిష్కరించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అనకాపల్లి సిరివెన్నెల కళాపీఠం సహకారంతో తానా సాహిత్య విభాగం – తానా ప్రపంచ సాహిత్య వేదిక ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకకు మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అధ్యక్షత వహించగా, సిరివెన్నెల కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, అనకాపల్లిలో పుట్టి పెరిగిన సీతారామశాస్త్రి తన సాహిత్య ప్రతిభతో ఈ ప్రాంతానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఆయన బాల్యం గడిపిన గాంధీనగర్‌లోనే విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని, ఇది ఒక దైవ సంకల్పమని అన్నారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి కళాపీఠం ద్వారా ఏటా సాహిత్య రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారం అందిస్తామని ఆయన ప్రకటించారు.

## నేడు జిల్లా కేంద్రం లో జరిగే గణతంత్రదినోత్సవ షెడ్యూల్ వివరాలు...

**నంద్యాల జనవరి25(నంది పత్రిక):-** నేడు (26-1-2026)న సోమవారం ఉదయం నంద్యాల జిల్లా కేంద్రంలోని పి.ఎస్.సి & కె.వి.ఎస్.సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా జరగనున్నాయి.

**భారత గణతంత్ర దినోత్సవ వేడుకల వివరాలు:**

ఉదయం 8:50 గంటలకు నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆగమనము.
08:55 – జిల్లా కలెక్టర్ గారి ఆగమనం.
09.00 – జాతీయ పతాకావిష్కరణ మరియు పోలీసు దళ గౌరవ వందన స్వీకరణ
09:05 – 09.15 వరకు జిల్లా కలెక్టర్ వారిచే సాయుధ దళ పరిశీలన
09:15 – జిల్లా కలెక్టర్ వారిచే గణతంత్ర దినోత్సవ సందేశం
09:30 – సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్
09:45 – వివిధ ప్రభుత్వ శకటముల ప్రదర్శన.
10:00 – బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు.
10:45 – అవార్డులు మరియు ప్రశంసా పత్రాల ప్రదానం.
11:10 – స్టాళ్లు సందర్శన
11:30 – జాతీయ గీతంతో కార్యక్రమం ముగింపు.

సదరు భారత గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలను ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు కవర్ చెయ్యగలరని మనవి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com